


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 04-02-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 127 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రత్యేక హెూదా ఇచ్చేది లేదు.. మరోసారి తేల్చి చెప్పిన కేంద్రం..



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వబోమని కేంద్ర ప్రభుత్వం మరోసారి తేల్చి చెప్పేసింది. ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తారా? లేదా? అని లోక్‌సభలో టీడీపీ ఎంపీ కేశినేని నాని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్.. ప్రత్యేక హెూదా ముగిసిన అంశం అని స్పష్టం చేశారు. 14వ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల మేరకు ప్రత్యేక హెూదా రద్దు చేశామన్నారు. అందుకే దాని స్థానంలో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించామని అనురాగ్ ఠాకూర్ తెలిపారు.

## కరోనా భారత్‌లో మూడో కేసు నమోదు

తిరువనంతపురం: చైనాను వణికిస్తోన్న కరోనా వైరస్ ఇప్పుడు భారత్‌కు భయపెడుతోంది. ఇప్పటికే కేరళలో కరోనా వైరస్ బారిన పడి ఇద్దరు చికిత్స పొందుతున్నారు. తాజాగా ఈ సంఖ్య మూడుకు చేరింది. కేరళలో మరో కేసు నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి కేకే శైలజ కూడా నిర్ధారించారు. కేరళ కాసర్‌గోడ్ జిల్లాలో ఈ కేసు నమోదైంది. ప్రస్తుతం బాధితుడిని ప్రత్యేకంగా ఓ వార్డులో తరువాయి 2లో..

## కరోనా వ్యాప్తిపై భారత్ అప్రమత్తం

### రంగంలోకి దింపిన టాస్క్‌ఫోర్స్ కమిటీ



న్యూఢిల్లీ : కరోనా వైరస్ త్వరగా వ్యాప్తి చెందడంతో భారత ప్రభుత్వం మరింత అప్రమత్తమైంది. ఈ ప్రాణాంతక వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు చర్యలు ముమ్మరం చేసింది. చైనాలోని భారత విద్యార్థులను తిరిగి స్వదేశానికి రప్పించారు. చైనా నుంచి వచ్చే ప్రయాణికులు, ఆ దేశంలోని ఇతర దేశస్తులకు ఇవీసా సౌకర్యాన్ని భారత్ తాత్కాలికంగా రద్దు చేసింది. తాజాగా కరోనా వైరస్‌పై మంత్రుల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సభ్యులుగా కేంద్ర హోంశాఖ సహాయకమంత్రి కిషన్‌రెడ్డితో పాటు స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి, పౌరవిమానయాన శాఖ మంత్రి, విదేశాంగ మంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్‌పోర్స్ కమిటీ సభ్యులు సమావేశం కానున్నారు. కాగా, కేరళలో సోమవారం మరో కరోనా కేసు నమోదైనట్లు అధికారులు గుర్తించారు. కేరళ కాసర్‌గోడ్ జిల్లాలో ఈ కేసు నమోదైంది. ప్రస్తుతం బాధితుడిని ప్రత్యేకంగా ఓ వార్డులో పెట్టి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే కేరళలో కరోనా వైరస్ బారిన పడి ఇద్దరు చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కరోనా వైరస్ వల్ల ఇప్పటికే చైనాలో 300 మందికి పైగా మృతి చెందారు. అలాగే 15 వేల మందికి ఈ వైరస్ సోకినట్టుగా నిర్ధారించారు. ఈ ప్రమాదకరమైన వైరస్ ఇప్పటివరకు 25 దేశాలకు విస్తరించింది.

## లోకకల్యాణార్థమై రాజశ్యామలా యాగం

- శ్రీనివాస చతుర్వేద హవనం పూర్ణాహుతిలో పాల్గొన్న ఏపీ సీఎం వైఎస్ జగన్ టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు.
- స్వరూపానందేంద్ర వ్యాఖ్యానంతో ముద్రించిన తత్త్వమసి గ్రంథావిష్కరణ
- పీఠ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ గవర్నర్ తమిళిసై. మంత్రి చలసాని శ్రీనివాస్ యాదవ్, రాజ్యసభ సభ్యులు సుబ్రహ్మణ్యస్వామి. విజయసాయిరెడ్డి
- స్వయం జ్యోతి మండపం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి



వార్త 8వ పేజీలో..

విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర వ్యాఖ్యానంతో ముద్రించిన తత్త్వమసి గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీచరణులు మహాస్వామి వారు, స్వాత్మానందేంద్ర స్వామి, ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి

## కరోనా నియంత్రణ బాబేచేయగలరు!

### వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు



అమరావతి: గాల్లో విమానాలు ఎగుర్తాన్నాయంటే నావల్లే. ఎక్కడో సముద్రంలో ఓడలు తేలిపోతాన్నాయంటే నా వల్లే. అమెరికాలో ఉండే నీ కొడుకుతో మాట్లాడతాన్నావంటే నా వల్లే.. ఈ తీరుగా మాటలు వినిపిస్తే ఠక్కున మనకు గుర్తొచ్చే వ్యక్తి చంద్రబాబు. ఓవైపు చైనా సహా ప్రపంచదేశాలను ప్రాణాంతక కరోనా వైరస్ పీడిస్తున్న తరుణంలో ప్రపంచం మొత్తం బాబు వైపే చూస్తోందంటూ వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. 'కరోనా వైరస్ ప్రబలుతున్న ఈ విపత్కర పరిస్థితుల్లో.. తుపానులను నియంత్రించగల అతీంద్రియ శక్తులున్న చంద్రబాబు నాయుడి వైపు తరువాయి 2లో..

## గ్యాస్‌లీక్‌ను అదుపుచేయాలి

### ఓఎన్‌జిసి అధికారులకు ఆదేశాలు

### గ్యాస్ నిర్వహణకు సీఎం జగన్‌తో చర్చిస్తాం

### ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్



తూర్పుగోదావరి, కాకినాడ: జిల్లాలోని కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామంలో ఆదివారం ఓఎన్‌జీసీ బావి నుంచి ఒక్కసారిగా గ్యాస్ పెద్ద శబ్దంతో ఎగసిపడిన విషయం తెలిసిందే. అయితే ఉప్పూడి ఓఎన్‌జీసీ గ్యాస్ లీక్ ప్రదేశాన్ని ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లీకవుతున్న గ్యాస్ ఫైర్ అయ్యే అవకాశం లేదన్నారు. సోమవారం సాయంత్రం వరకు లీక్ అవుతున్న గ్యాస్‌ను అదుపుచేయాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ లీక్‌ను అదుపు చేసేందుకు ఓఎన్‌జీసీ అన్ని ఏర్పాట్లు చేసిందని పిల్లి సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు.

ఉప్పూడి గ్యాస్ సంఘటన మానవ తప్పిదం వల్లే జరిగిందని మంత్రి విశ్వరూప్ అన్నారు. నిర్వహణలో తరువాయి 2లో..

## సాగునీటి ప్రాజెక్ట్‌లపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: నిర్దేశిత సమయంలోగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యేలా ప్రత్యేక ద ృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్థికపరమైన అంశాలను పరిశీలించి తుది ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన సూచించారు. సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తరువాయి 2లో..




## అమరావతి భూములపై ముమ్మరంగా సీఐడి విచారణ

### భూములు కొన్న తెల్లరేషన్‌కార్డ్‌దారులకు నోటీసులు



విజయవాడ : అమరావతి భూముల కొనుగోలు సంబంధించి సీఐడీ దూకుడు పెంచింది. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా సీఐడీ విచారణ ముమ్మరం చేసింది. అమరావతిలో 4వేల ఎకరాల భూముల కొనుగోళ్లలో అక్రమాలు జరిగినట్టుగా కేబినెట్ సబ్‌కమిటీ ఇప్పటికే నివేదిక సిద్ధం చేసిన సంగతి తెలిసిందే.

ఈ నివేదిక ఆధారంగా భూములు కొనుగోలు చేసిన రాజకీయ నాయకులపై సీఐడీ విచారణ చేస్తోంది. అమరావతి కోర్ ఏరియాలో 720 ఎకరాల భూమిని తెల్లరేషన్ కార్డు హోల్డర్స్ కొనుగోలు చేసినట్టు సీఐడీ అధికారులు గుర్తించారు. మొత్తంగా 790 మంది తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకు అధికారులు నోటీసులు కూడా జారీచేశారు. అలాగే అమరావతి భూముల కొనుగోలుపై విచారణ చేయాలంటూ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ ఈడీకి లేఖ రాశారు. భూ డాక్యుమెంట్లతోపాటు, తెల్లరేషన్ కార్డు హోల్డర్ల వివరాలను ఈడీకి పంపించారు. ఈ లేఖకు సంబంధించి ఈడీ రెండు రోజుల్లో రంగంలోకి దిగనున్నట్టుగా సమాచారం.

## అమరావతిలో చంద్రబాబు భారీ కుంభకోణం

### వైఎస్సార్ సీపీ లోక్‌సభాపక్ష నేత పీవీ మిథున్‌రెడ్డి



ఢిల్లీ: చంద్రబాబునాయుడిని కాపాడటమే టీడీపీ ఎంపీల ప్రధాన అజెండా అని వైఎస్సార్ సీపీ లోక్‌సభాపక్ష నేత పీవీ మిథున్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం పార్లమెంట్ సమావేశంలో అమరావతిపై మాట్లాడారు. అమరావతిలో చంద్రబాబు భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఆయన అన్నారు. టీడీపీ నేతలు రాజధాని ప్రాంతంలో నాలుగు వేల ఎకరాల భూమి కొన్నట్టు ప్రాథమిక విచారణలో తేలిందని మిథున్‌రెడ్డి తరువాయి 2లో..

## నేడు అరుకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి పర్యటన

కొయ్యూరు : అరుకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి మంగళవారం కొయ్యూరు రానున్నారని, మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## ప్రతీ పంచాయతీ సచివాలయంలో రేషన్‌కార్డుల లబ్ధిదారుల జాబితా

అనంతగిరి : మండలంలోని రేషన్ కార్డుల లబ్దిదారుల జాబితా ప్రతీ పంచాయతీ సచివాలయం లో ఉంచడం జరిగింది. అనంతగిరి మండలములో రేషన్ కార్డులు జాబితాలు అన్ని సచివాలయములో ప్రచురణ చేయడమైనది. సదరు రేషన్ కార్డుల జాబితాలో ఏమైన అభ్యంతరములు వున్న ఎడల నేరుగా సంబంధిత గ్రామాల రెవిన్యూ అధికారులు ను సంప్రదించవలసినదిగా కోరడమైనది. సదరు ఏమైన అభ్యంతరములు వచ్చిన ఎడల ఆయా, గ్రామాల రెవిన్యూ అధికారులునకు గల లాగిన్ లో అఫ్ లోడ్ చేయుదురని, అనంతగిరి తహాశీల్దారు పత్రికా ముఖంగా తెలియపరిచారు.

## లంకెలపాలెంలో ఉపాద్యాయులుకు ఇంగ్లీషుపై శిక్షణాతరగతులు




పరవాడ: జివిఎమ్‌సి యాభై అరోవ వార్డు పరిదిలోగల లంకెలపాలెం హైస్కూల్లో సోమవారము ఉపాద్యాయులుకు ఇంగ్లీషుపై శిక్షణాతరగతులు నిర్వహించారు. మండల విద్యాశాఖాఅదికారణి మరియు కోర్సు డైరక్టర్ అనిత హెచ్ ఎమ్ అద్వర్యంలో అంగ్లబాష అభివ ృద్దికై శిక్షణా కార్యక్రమాలు ప్రారంభము అయ్యాయి.ఇవి మూడువిడతలుగా ప్రతి విడద ఐదురోజులుగా శిక్షణాకార్యక్రమాలు జరుగును.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్ జె డి (రిజనల్ జాయింట్ అఫీసర్ ) నాగేశ్వరావు హజరై అయన చేతులుమిదగా ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించిఅయన మాట్లడుతూ ఈకార్యక్రమ ఉద్దేశాన్ని, అవసరాన్ని ప్రతిఉపాద్యాయుడు పట్టుసాదించి పాఠశాలఅభివ ృద్దికి మరియు విద్యార్దులు అంగ్లం పట్ల పట్టు సాదించేందుకు ప్రయత్నము చేయాలనీ కోరారు. ఈకార్యక్రమంలో సునీత,రాజేశ్వరి, అమ్మినాయుడు,యామిని,సిఅర్పిలు తథితర్లు పోల్గోన్నారు.

## రావాడలో రైతులుకు అవగాహన సదస్సు

పరవాడఃపరవాడ మండలమురావాడ గ్రామంలో సోమవారము రైతులుకురైతు భరోసా కేంద్రాలుపై అవగాహణసదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్దానిక వ్యవసాయ అదికారణి చంద్రావతి హజరైన్నారు. అనంతరము ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ అదికారణి చంద్రావతి మాట్లడుతూ రైతులుకు రైతుభరోసా కేంద్రాలుపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కావలి వాసు అధికసంఖ్యలోరైతులుతదితర్లు పోల్గోన్నారు.



సోమవారం విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ విజయప్రసాద్ మళ్ల

## సింహాద్రినాథుని అన్న ప్రసాదానికి రూ.50వేలు విరాళం



సింహాచలం : సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి విజయనగరం బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన ఇనుగంటి రమేష్ సురేష్ సుజాత అనే భక్తులు 50 వేల రూపాయలు విరాళంను స్వామి అన్నప్రసాదంగాను సమర్పించారు. ఆయన కుటుంబ సభ్యులు సమేతంగా నగదును దేవస్థానం ఈఓ ఎం.వేంకటేశ్వర రావు కిఅందజేశారు . అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 50 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

### - 4 గురు ముద్దాయిలు అరెస్టు
### - నాటు సారాయి రవాణాతో ఒక మోటార్ బైక్‌స్వాధీనం



పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ దాస్ వారి ఆధ్వర్యంలో జగ్గంపేట పెద్దాపురం మండలం లలో దాడులు మరియు రూట్ వాచ్ లు నిర్వహించగా గొల్లల గుంట గ్రామ పరిధిలో మోటారు బైక్ పై సారాయి రవాణా చేయుచున్న రాయుడు రాంబాబు, నరాల సత్యనారాయణ అను ఇద్దరు వ్యక్తులను 30 లీటర్ల సారాయి తో పట్టుకుని కేసు నమోదు చేయడమైనది. మరియు కాట్రావుల పల్లి గ్రామం లో లావేటి దొరబాబు అను వ్యక్తిని 10 లీటర్ల సారాయితో వాలుతిమ్మాపురం గ్రామంలో ఉరదాసు సత్యవతి అను స్త్రీ ని 10 లీటర్ల సారాయి తో పట్టుకుని అరెస్ట్ చేసి సదరు 4 గురు ముద్దాయిలను రిమాండ్ కు పంపించడమైనది.

ఈ దాడుల్లో దాస్, తాతారెడ్డి, విజయ కుమార్ సుభాని మరియు తదితర స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రద్దు చేసిన పింఛన్లను తక్షణమే అమలు చెయ్యాలి



గాజువాక:నవశకం పేరుతో రద్దు చేసిన పింఛన్లును తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం జీవీఎంసీ జోన్-5గాజువాక జోనల్ కార్యాలయంలో జెడ్పీ ని కలిసి సమస్య ను పరిష్కరించాలంటూ వినతి పత్రాన్ని ఇచ్చారు. అనంతరం జోన్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల జీవితాలతో ఆదుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 45 సం లకే ఫించన్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఉన్నవాటినే ఎదో కారణం తో తొలగించడం దారుణమని అన్నారు. జోన్లో సుమారు 6318 అర్హులైన పింఛన్లు తొలిగించినట్లు సమాచారం ఉందని అన్నారు. గాజువాక ప్రాంతంలో ఎక్కువగా నిర్వాసితులు ఉన్నారని,వారికి గతంలో ప్రభుత్వం ఇచ్చిన 107 గజాలు స్థలంలో ఇళ్ళు కట్టుకుని ఉన్నారని అన్నారు.అయితే ఇప్పుడు కుటుంబాలు పెరిగాయని కాని అదే స్థలంలో నివసిస్తున్న వారికి ఇంటి స్థలం ఉందని పింఛన్లు నిలిపివేయడం దారుణం అని మండిపడ్డారు. అలాగే గతంలో ఒంటరి మహిళ కు పింఛన్లు ఇచ్చేవారని,అవి కూడా తొలగించడం అన్యాయం అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తప్పులను సరిదిద్ది పింఛన్లు ఇవ్వాలని,లేని యెడల పోరాటం ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, పింఛనుదారులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## గ్యాస్‌లీక్‌ను అదుపుచేయాలి

జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందన్నారు. ఓఎన్‌జీసీ అధికారులు గ్యాస్ చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రెండు పద్ధతుల్లో గ్యాస్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. మూడు నాలుగు గంటల్లో అదుపు చేయడానికి అవకాశం ఉందని విశ్వరూప్ చెప్పారు. కోనసీమలో గ్యాస్ తవ్వకాలు, నిర్వహణకు సంబంధించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో చర్చిస్తామని మంత్రి విశ్వరూప్ తెలిపారు.

## కరోనా నియంత్రణ బాబేచేయగలరు!

ప్రపంచమంతా చూస్తోందని ట్వీట్ చేశారు. కరోనా వైరస్ బారినుంచి కాపాడేందుకు ఆయన ఏదో ఒకటి చేయకపోతే ఈ భూమ్మీద మనుషులెవరూ మిగలరని ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా అందరూ ఆందోళన చెందుతున్నారంటూ' వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### అమరావతిలో చంద్రబాబు

## భారీ కుంభకోణం

వ్యాఖ్యానించారు. దారిద్ర్యరేఖ దిగువన ఉన్న 780 మంది కోట్లు పెట్టి భూములుకొన్నారని ఆయన అన్నారు. అమరావతి భూకుంభకోణంపై విచారణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగిందని ఎంపీ మిథున్‌రెడ్డి తెలిపారు.

## సాగునీటి ప్రాజెక్ట్‌లపై సీఎం జగన్ సమీక్ష

సోమవారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జల వనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ సహా ఉన్నతాధికారులు హాజరు అయ్యారు.

గోదావరి-క ృష్ణా నదుల అనుసంధానంపై సుదీర్ఘంగా చర్చించిన ముఖ్యమంత్రి ప్రతిపాదనల్లో మార్పులు, చేర్పులపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులు, రాయలసీమలో కరువు నివారణ కోసం చేపట్టాల్సిన కాల్వల విస్తరణ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై ముందుకెళ్లాలన్నారు. వీటిపై మరింత అధ్యయనం చేసి, అనుసరించాల్సిన సాంకేతిక పరిజ్ఞానం, నిర్దేశిత సమయంలో ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడాలన్నారు. (బాబు పాలనలో సీమ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం)

పోలవరం నుంచి విశాఖకు ప్రత్యేక పైప్‌లైన్‌పై కూడా ప్రణాళిక సిద్ధం చేయాలని, పోలవరం, వెలిగొండ, చిత్రావతి, గండికోట ప్రాజెక్టులకు సంబంధించి ఆర్ అండ్ ఆర్‌పై పూర్తిస్థాయిలో ద ృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోలవరం మినహా ప్రస్తుతం కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులకు రూ.25,698 కోట్లు, రాయలసీమ కరువు నివారణ పనుల కోసం రూ.33,8689 కోట్లు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కోసం రూ.15,488 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.

## కరోనా భారత్‌లో మూడో కేసు నమోదు

పెట్టి చికిత్స అందిస్తున్నారు.కాగా, కరోనా వైరస్ వల్ల ఇప్పటికే చైనాలో 300 మందికి పైగా మృతి చెందారు. అలాగే 15 వేల మందికి ఈ వైరస్ సోకినట్టుగా నిర్ధారించారు. ఈ ప్రమాదకరమైన వైరస్ ఇప్పటివరకు 25 దేశాలకు విస్తరించింది. కరోనా వైరస్ త్వరగా వ్యాప్తిచెందడంతో భారత్ అప్రమత్తమైంది. చైనా నుంచి వచ్చే ప్రయాణికులు, ఆ దేశంలోని ఇతర దేశస్తులకు ఇవీసా సౌకర్యాన్ని భారత్ తాత్కాలికంగా రద్దు చేసింది. ప్రత్యేక ఆరోగ్య పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్టు బీజింగ్‌లో భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. ఇక అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలు చైనా మీదుగా ప్రయాణించే వారిని కూడా తమ దేశంలోకి రానివ్వకూడదని నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల యంత్రాంగాలు ప్రత్యేక వైద్య పరీక్షలకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి.

## గ్రామీణ ఆర్ధిక పరిపుష్టికి కేంద్ర బడ్జెట్ చేయూత

### పి.ఆర్.ఎస్.ఐ. సభలో ప్రొఫెసర్ శ్రీరామ మూర్తి

విశాఖపట్నం: ప్రపంచ ఆర్ధిక రంగం మందగమనంలో ఉన్న తరుణంలో గ్రామీణ ఆర్ధిక పరిపుష్టికి కేంద్ర బడ్జెట్ ప్రాధాన్యతనిస్తూ పథకాలు, కేటాయింపులు చేయడం సముచితంగా ఉందని ప్రముఖ ఆర్ధికరంగ నిపుణులు, ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆర్ధిక శాస్త్ర విభాగం విశ్రాంత ప్రొఫెసర్ కె.శ్రీరామ మూర్తి అభిప్రాయపడ్డారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ సోమవారం తేది. 03-02-2020న హెూటల్ దసపల్లాలో ఏర్పాటు చేసిన 'కేంద్ర బడ్జెట్ విశ్లేషణ' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశ స్థూల జాతీయోత్పత్తిని పెంచడం, పెట్టుబడులను ఆకర్షించడం, సంక్షేమ పథకాల ద్వారా సమాజంలో ఆర్ధిక సమతుల్యతను సాధించడంపై కేంద్ర బడ్జెట్ ద ృష్టి సారించిందన్నారు. అయితే రోడ్డు, ఉపరితల రవాణా మార్గాలతోపాటు జలరవాణాకు ప్రాధాన్యత ఇచ్చి ఉంటే ఉద్యోగాల కల్పన, అదనపు ఆదాయం లభించి ఉండేదన్నారు. అలాగే ఆహార భద్రత విషయంలో బడ్జెట్‌లో ద ృష్టిపెట్టి ఉంటే బాగుండేదన్నారు. కేంద్ర పథకాలను, నిధులను వినియోగించుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు సరైన కసరత్తు చేయవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ ఛాప్టర్ అధ్యక్షులు పి.ఎల్.కె.మూర్తి, దక్షిణ భారత విభాగం ఉపాధ్యక్షులు యు.ఎస్.శర్మ, కార్యదర్శి బి.ఆర్.విక్రమ్ కుమార్, ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ధోని కెరీర్‌పై కపిల్ దేవ్ ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: టీమిండియా సీనియర్ ఆటగాడు మహేంద్రసింగ్ ధోని కెరీర్‌పై అనేక వార్తలు వినిపిస్తున్నాయి. గత ఏడాది జరిగిన వన్డే ప్రపంచప్‌లో ఓటమి తరువాత అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న మహీ.. అప్పటి నుంచి మైదానంలో కనిపించలేదు. ఇటీవల బీసీసీఐ ప్రకటించిన సెంట్రల్ కాంట్రాక్టుల్లోనూ మాజీ కెప్టెన్‌కు చోటు దక్కని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అతని భవితవ్యంపై అనేక ఊహాగానాలు వస్తున్నాయి. మహేంద్రుడు ఇక ఆటకు గుడ్‌బై చెప్పినట్లే అని సోషల్ మీడియా కోడైకూస్తోంది. ఈ క్రమంలోనే ధోని భవిష్యత్తుపై టీమిండియా కోచ్ రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగానూ మారాయి. ఐపీఎల్‌లో మంచి ప్రదర్శన నమోదు చేయకపోతే అంతర్జాతీయ క్రికెట్ నుంచి స్వయంగా తప్పుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే తాజాగా టీమిండియా దిగ్గజ ఆటగాడు, మాజీ సారథి కపిల్ దేవ్ ధోని భవిష్యత్తుపై పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. సోమవారం ఆయన ఓ మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచకప్ తరువాత ధోని మళ్లీ మైదానంలో కనిపించలేదు. దాదాపు ఆరునెలల సమయం ఆటకు దూరంగా ఉంటే.. మళ్లీ రీఎంట్రీ ఇవ్వడం అంత సాధారణమైన విషయం కాదు. అయితే ధోనికి ముందు ఐపీఎల్ రూపంలో మంచి అవకాశం ఉంది. అక్కడ ధోని కనుక రాణిస్తే బీసీసీఐ నుంచి మళ్లీ పిలువు ఊహించవచ్చు. ఐపీఎల్‌లో ఆడే ఆటతోనే అతని భవితవ్యం ముడిపడి ఉంది. లేకపోతే ధోనిని జట్టులోకి ఎంపికచేయడం చాలా కష్టం. ధోని భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశాడు. కానీ ఆరునెలల పాటు జట్టుకు దూరంగా ఉంటే రిటైర్మెంట్‌పై సందేహాలు రావడం సహజమే అని కపిల్ అభిప్రాయపడ్డాడు.

## రెండు రోజుల వ్యవధిలోనే నల్ల బూడిద సమస్యకు పరిష్కారం చూపిస్తాం : ఆర్.డి.వో



పెద్దాపురం : నల్లబూడిద సమస్యపై కమిటీ వేసినా, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నల్లబూడిద సమస్య చాలా తీవ్రంగా ఉందని సిఐటియు ప్రజాసంఘాలు ఆర్.డి.వోకి విన్నవించాయి. కంపెనీ ప్రతినిదులు, అధికారులు, బాధితులతో డివిజన్ మండల స్థాయి అధికారులు సమావేశం జరిపి, కంపెనీలు నల్ల బూడిద రాకుండా నివారించాలని చెప్పినా సరే నల్ల బూడిద ఆగడం లేదని ఆర్.డి.వో కి ప్రజాసంఘాల నాయకులు తెలియజేసారు. ఉమ్మడి సమావేశం తరువాత రెండురోజులు నల్లబూడిద రావడం ఆగిందని మరలా ఇప్పుడు విపరీతంగా నల్లబూడిద వస్తుందని అన్నారు. ఆర్.డి.వో మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇఇ సమయం ఇవ్వడం లేదని. ఆయన సమయం తీసుకొని కంపెనీలకు సజన్ విజిట్ పెడదామని అన్నారు. అక్కడే కంపెనీలకు నోటీసులు జారీచేసే పని చేద్దామని అన్నారు. వెంటనే నల్లబూడిద సమస్యను పరిష్కరించాలని లేకుంటే ఆందోళన చేయడం తప్ప మరోమార్గం లేదని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు ముక్తార్ ఆలీ, సరెళ్ళ ప్రవీణ్, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతల సత్యనారాయణ, గంగ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేథరిన్ స్కూల్‌లో అబ్బురపరచిన వైజ్ఞానిక ప్రదర్శన




భీమునిపట్నం : భీమిలి మండలం మూలకుద్దు ఉప్పుగల్లి రోడ్డులో ఉన్న కేథరిన్ స్కూల్‌లో రెండు రోజుల పాటు జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఇస్రో (రేంజ్ ఆపరేషన్) డైరెక్టర్ ఆర్ వరప్రసాద్ హాజరైసైన్స్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అనేక రంగాల్లో ముందు ఉండాలని చెప్పారు.

అంతేకాకుండా అంతరిక్ష పరిశోధనా రంగంలో మన భారత్ ఎదిగినట్లు చెప్పారు.అలాగే విజయ సాధనలో పది శాతం తెలివితేటలు వాడితే మిగిలిన తొంబై శాతం హార్డ్ వర్క్ చేయాలని అన్నారు. శ్రీహరి కోట స్పెస్ సెంటర్‌లో పి ఎస్ ఎల్ వి, జి ఎస్ ఎల్ వి, ఎల్ వి ఎం 3 సాటిలైట్ వంటి వాహనాల ప్రయోగం లో అనుభవాలను వివరించారు. కేథరిన్ విద్యా సంస్థల అధినేత అలీవర్ రాయ్ మాట్లాడుతూ విద్యార్థులు నెల రోజుల నుండి ఎంతో కష్టపడి సైన్స్ ఫెయిర్ కోసం సుమారు 120 నమూనాలు చేసి అదరహో అన్పించినందుకు ఆనందంగా ఉందని చెప్పారు. వైజ్ఞానిక ప్రదర్శన, లో సోలార్, గ్రామీణ ప్రాంతం, చిన్నప్పటి ఆటలు, నీటి ని సులువుగా శుభ్రపరిచే విధానం, ప్లాస్టిక్ ఉపయోగించడం వలన కలిగే నష్టాలు, వైద్య మొక్కలు, కొండ మీద నుంచి నీరు క్రిందకు వచ్చినప్పుడు ఆ నీటిని ఏ విధంగా ఉపయోగించాలనే నమూనా, రోబోటిక్, ఫుడ్ పిరమిడ్ తదితర అంశాలపై నమూనాలను ప్రదర్శించారు. అంతకముందు కేథరిన్ విద్యా సంస్థల అధినేత అలీవర్ రాయ్ , డైరెక్టర్ ఇవాంజిలిన్ రాయి ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ ఇంటర్ స్కూల్ క్విజ్ పోటీలు నిర్వహించారు.

క్విజ్ హై స్కూల్ విభాగం లో . కేథరిన్ స్కూల్ కి ప్రధమ స్థానం, రెండవ స్థానం శశి స్కూల్, మూడవ స్థానం ఎ ఎం జి స్కూల్ కి వచ్చాయి. ఇందులో చుట్టు ప్రక్కల ప్రాంతాల స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖగోళ, అంతరిక్ష శాస్త్రాలపై ఆసక్తిని రేపేలా ప్లానిటోరియం

- అందరి సలహాలతో కార్యాచరణ
- నిపుణులతో సమావేశమైన మెట్రోపాలిటన్ కమిషనర్ కోటేశ్వరరావు



సిరిపురంః ఖగోళ, అంతరిక్ష శాస్త్రాలపై ఆసక్తిని రేపే ప్లానిటోరియమ్ ఏర్పాటు చేస్తున్నామని మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వరరావు తెలిపారు. ప్లానిటోరియం ఏర్పాటుపై మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిపుణులతో సోమవారం తొలి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు నిపుణులతో కైలాసగిరిపై ప్లానిటోరియం ఏర్పాటు చేయబోయే స్థలాన్ని సందర్శించారు. అనంతరం వీఎంఆర్‌డిఎ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సభ్యుల సలహాలను కమిషనర్ స్వీకరించారు. ప్లానిటోరియం సైజు, ఏ రకమైన డోమ్ ఏర్పాటు చేయాలి, సిటింగ్ పరిమాణం, ఎన్ని షోలు వేయాలి, ఒక్కో షో కు ఎంత సమయం కేటాయించాలి, సెర్వెర్, స్క్రీన్, సౌండ్ ఎక్విప్‌మెంట్ తదితర సాంకేతిక అంశాలపై పలు సలహాలను, సూచనలను అందించారు. ప్లానిటోరియంలో చూపే వివరాలను బైట డిజిటల్ లైబ్రరీలో పొందుపరచాలని, అలాగే విద్యార్థులకు, నాలెడ్జ్‌ను పెంపొందించేలా వర్క్‌షాప్‌లను, ఇంటరాక్టివ్ తరగతులను నిర్వహించాలని సభ్యులు సూచించారు.

కమిషనర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్య, విజ్ఞానం అందించడంతో వటు పరిశోధనకు కూడా ఉపయోగపడేలా డిజైన్ చేయాలన్నారు. వీక్షకులకు వినోదంతో పాటు ఖగోళ, శాస్త్రాలపై ఆసక్తిని రేపేలా, మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా ఉండాలన్నారు. అన్ని అంశాలపై తదుపరి సమావేశంలో స్పష్టత వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా. మనజీర్ జిలానీ, సామూన్, కమిటీ సభ్యులు కోల్కతా బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ డైరెక్టర్ డా. దేవి ప్రసాద్ దువారి, బెంగళూరు జవహర్‌లాల్ నెహ్రూ ప్లానిటోరియం డైరెక్టర్ డా. ప్రమోద్ జి. గల్గాలి, జెఎన్‌టియు ఐటి హెడ్ డా. జయ సుమ, క్యూరేటర్, ఎన్‌సిఎస్‌ఎం, కోల్‌కటా డా. ప్రమోద్ గ్రోవర్, ఎన్‌సిఎస్‌ఎం, కోల్‌కటా జిలాని, సెక్రటరీ శ్రీనివాస్, ఎస్.ఈ. రామ్మోహన్ రావు, ఈఈ భవాని శంకర్, సోమశేఖర్, ఏఈ మూర్తి తదితరులు హాజరైనారు.

# భీమిలి నూకాలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా వాసుపల్లి ఎల్లాజీ



భీమునిపట్నం : భీమిలి నూకాలమ్మ ఉత్సవ కమిటీ ఎన్నిక స్థానిక నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలో జరిగాయి. ఇందులో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గా వాసుపల్లి ఎల్లాజీ (రంగ ) , ప్రధాన కార్యదర్శి గా అప్పికొండ అప్పలనాయుడు, కోశాధికారిగా ఎచ్చెర్ల హరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కాసరపు చిన ఎల్లాజీ, కోఆర్డి నేటర్ గా కొండ్రు రామ సూరప్పడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీ (రంగ ) మాట్లాడుతూ మార్చి 23 నుంచి 26వ తేదీ వరకు జరగబోయే ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

# 120 మందికి వైద్య పరీక్షలు

భీమునిపట్నం : తగరపువలస మార్కెట్ వద్ద విజయ నగరం ఘోష ఆసుపత్రి కి చెందిన డాక్టర్ బండారు వెంకటేష్ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 120 మందికి జనరల్ వైద్య సేవలతో పాటు రక్త పోటు మధుమేహం పరీక్షలు నిర్వహించారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సన జాగ్రత్తలు వివరించారు.

# సిపిఎం, ప్రజాసంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సోమవారం విశాఖపట్నం శారదాపీఠానికి విచేస్తున్న సందర్భంగా సిపిఎం, సమైక్యరైతు ప్రజా సంక్షేమ సంఘం నాయకులను ముందస్తు అరెస్టులు చేయడాన్ని సిపిఎం పార్టీ గ్రేటర్ విశాఖనగర కమిటీ తీవ్రంగా ఖడిస్తున్నట్లు సిపిఎం పార్టీ ఒక ప్రకటనలో పేర్కొంది. సమైక్య రైతు ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వై.కె.నాయుడు, టి.వి.కె.రాజు, పి.వి.ఎస్.ఎల్.ఎన్. శాస్త్రీ, సిపిఎం పార్టీ నాయకులు జి.అప్పలరాజులను తెల్లవారుజామునే ఇంటి వద్ద అరెస్టులు చేసి స్టేషన్‌లో నిర్భందించారు. టి.వి.కె. రాజును గృహ నిర్భందం చేసారు. నిర్భందాలు, అరెస్టులతో ప్రజాఉద్యమాలను అణిచి వేయాలను కోవడం అన్యాయమన్నారు.

# గీతం ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా విశేష సేవలు




సాగర్‌నగర్ః స్థానిక మధురవాడలోని చినగదిలి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఐఇఇఇ విద్యార్థులు మరియు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిభిరం సోమవారం ముగిసింది. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హజరైన గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలన్నారు.ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాధ్యతను మరవకూడదన్నారు. గీతం విద్యార్థులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి నిరంతర కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు. గీతం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు రిజిస్ట్రార్ కె.వి.జి.డి.బాలాజీ బహుమతులు అందజేసారు.

కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ఇసిఇ విభాగం అధిపతి ప్రొపెసర్ జయశ్రీ, గీతం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మహ్మద్ కె.ఎన్.చిష్టి, పి.రాజు విద్యార్థి కో-ఆర్డినేటర్లు కె.మనోజ్ డి.హర్షతేజ, ఆర్.సంపత్ కుమార్ , వి.ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.100 మందికి పైగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మూడు రోజుల పాటు పాఠశాల విద్యార్థులతో గడిపి వారికి వివిధ పోటీలను నిర్వహించారు.పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు.

విద్యార్థులకు నోటిపుస్తకాలను పంపిణీ చేశారు.బాలికలకు ఆరోగ్య పరమైన సూచినలు చేశారు.పాఠశాల ఆవరణంలో గోడలపై విజ్ఞానాన్ని పెంచే రంగుల చిత్రాలను గీశారు.

# కరోనా వైరస్‌కు హెూమియో మందుల పంపిణీ



భీమునిపట్నం: ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ (పిఠాపురం) ఆధ్వర్యంలో భీమిలి పాత బస్టాండ్ వద్ద, తగరపువలస పెట్రోల్ బంక్, కరోనా వైరస్ వ్యాధి నిరోధక హెూమియో పతి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ట్రస్ట్ కన్వీనర్ డాక్టర్ ఆనందకుమార్ పింగళి పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. వేగంగా విజ ృంభిస్తున్న కరోనా వైరస్‌ను నియంత్రణకు హెూమియో పతి వైద్య విధానం లో మందులు ఉన్నాయని, ఈ హెూమియోపతి మందు వాడడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొందించే వ్యాధిని ఎదుర్కొనే శక్తి కలుగుతుందని చెప్పారు. ఈ మందులు గర్భిణీలు, చిన్నపిల్లలు, ఇతర మందులు వాడుతున్న వారూ కూడ వాడవచ్చని తెలిపారు. జ్వరం, తలనొప్పి, గొంతు, ఊపిరి తిత్తుల సమస్యలతో బాధపడేవారు అశ్రద్ద చేయకుండా డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డి.సత్యనారాయణ, రామారెడ్డి, ఆచారి,రత్నకుమార్, శ్రీనివాస్ , మోహన్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జోన్ 1 స్పందనకు 9 వినతులు



మధురవాడః మహ విశాఖ జోన్ వన్ పరిధిలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమం లో మొత్తం తొమ్మిది వనతులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు, వాటిని సంబంధిత విభాగాల అధికారులు కు పంపి తక్షణం సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామన్నారు అలాగే మూడవ వార్డు బి ఎన్ ఆర్ కాలనీ వాసులు జోనల్ కార్యాలయం వద్ద త్రాగునీటి సరఫరా సక్రమంగా లేకపోయినప్పటికీ పన్నులు మాత్రం అధిక మొత్తంలో కట్టాలని ఇచ్చిన నోటీసులు పై స్థానిక నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు, అనంతరం జోనల్ కమీషనర్ కు వినతిపత్రం ఇచ్చారు, దీనిపై స్పందించిన జెడ్ సంబందిత విభాగం ఎఇ కి వీటిపై సమగ్ర సర్వే చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వి ఎన్ కుమార్, మధురవాడ జోన్ కార్యదర్శి డి అప్పలరాజు, సిఐటియూ నాయకుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జోన్ 1 పరిధిలోని ఓటర్ల జాబితా విడుదల

మధురవాడ: మహా విశాఖ సాధారణ ఎన్నికలు నిర్వహించేందుకు గాను వార్డుల విభజన అనంతరం ఓటర్ల జాబితాను విడుదల చేశారు.

ప్రభుత్వం వారు తెలిపిన షెడ్యూలు ప్రకారం జీవీఎంసీ జోన్ వన్ పరిధిలోగల తొమ్మిది వార్డులకు సంబంధించిన ఓటర్ల జాబితాను వార్డుల వారీగా సచివాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో, రెవెన్యూ కార్యాలయం నందు, జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నందు మరియు జోన్ వన్ కార్యాలయంలోని ఓటర్ల జాబితాను ఏర్పాటు చేసారు.

ఈ సందర్భంగా మధురవాడ జోన్ వన్ జోనల్ కార్యాలయంలో



సోమవారం జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము ఓటర్ల జాబితా లిస్ట్ ను ఏర్పాటు చేశారు. అలాగే జోన్ వన్ పరిధిలో ఉన్న నూతనంగా ఏర్పడిన 9 వార్డులలో వార్డ్ కి ఒక సచివాలయం చొప్పున 9 సచివాలయాల్లో ఓటర్ల జాబితాను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారి పేర్లను ఓటర్ లిస్టులో పరిశీలించు కోవాలని జోన్ వన్ జెడ్ సి బి. రాము కోరారు.

# పింఛన్ తొలగింపుపై వికలాంగుల ధర్నా




గాజువాక : అడ్డగోలు నిబంధనలు పెట్టి తమ పింఛన్లను తొలగించారంటూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) ఆధ్వర్యాన సోమవారం గాజువాక జోనల్ కార్యాలయం ఎదుట వికలాంగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఇష్టారీతిన పింఛన్లను తొలగించడం దారుణమన్నారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణ సమయంలో భూములు అప్పగించిన వికలాంగుల కుటుంబాలకు అప్పట్లో 107 గజాల స్థలం ఇవ్వగా ఇల్లు కట్టుకుని వారంతా నిర్వాసిత కాలనీల్లో జీవిస్తున్నారని చెప్పారు. వీరంతా ప్రభుత్వం చెప్పిన స్థల పరిధిని మించి ఉన్నారంటూ అధికారులు ఈ నెల నుంచి పింఛన్లు నిలిపివేశారన్నారు. దీంతో వికలాంగులు తీవ్రంగా నష్టపోయి మనో వేదనకు గురవుతున్నారని తెలిపారు. నాడు స్టీల్‌ప్లాంట్ కోసం సర్వం కోల్పోగా, నేడు జగన్ ప్రభుత్వ నిర్ణయంతో ఉన్న పింఛను భరోసానూ కోల్పోయారన్నారు. 300 యూనిట్లు కంటే ఎక్కువ విద్యుత్ వినియోగం ఉంటే అటువంటి వారి పింఛన్‌నూ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు. వికలాంగులు ఎక్కువగా జ్యూస్ సెంటర్లు, తోపుడు బండ్లు, చిన్న చిన్న మెకానిక్ షాపులు పెట్టుకుని జీవిస్తున్నారని, వారి వృత్తిరీత్యా అక్కడ విద్యుత్ వినియోగం కాసింత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. దీన్నే సాకుగా చూపి ప్రభుత్వం పింఛను నిలిపి వేయడం తగదన్నారు. సంఘం నగర అధ్యక్షులు పాల వెంకయ్య మాట్లాడుతూ ఒకే ఇంటికి ఒకే పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జన్మభూమి కమిటీల మాదిరిగానే నేడు కొందరు వార్డు, గ్రామ వాలంటీర్లు పనిచేస్తూ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారన్నారు. తప్పుడు సమాచారంతో వార్డుల్లోని కొందరి వికలాంగుల పింఛన్లును ఆపేస్తున్నారని తెలిపారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి అర్హుల పింఛన్లను పునరుద్ధరించకుంటే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గాజువాక, స్టీల్ జోన్ నాయకులు జీవన కుమారి, గోవిందరెడ్డి, లక్ష్మి, ధర్మ, కోటి, ఈశ్వరరావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు. గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పోరాటానికి మద్దతు తెలిపారు.

# "డయల్ యువర్ కలెక్టర్" కు 12 కాల్స్



విశాఖపట్నం: సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 12 ఫోన్ కాల్స్ వచ్చాయి. జిల్లా పంచాయతీ అధికారి రోణంకి గోవిందరావు ఫోన్ చేసిన వారికి సమాధానాలు ఇచ్చారు. ములగాడ మండలం గొల్లపాలెం నుండి ముత్యం సత్యనారాయణ మాట్లాడుతూ తమ గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. కంచరపాలెం నుండి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు చోడవరం మండలం భోగాపురం గ్రామంలో గ్రామకంఠం సర్వే నంబరు 164 లో స్థలం ఉన్నదని దానిని వేరొకరు ఆక్రమణ చేశారని, ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. మాకవరపాలెం మండలం కొండల అగ్రహారం గ్రామం నుండి సింహ చక్రవర్తి ఫోన్ చేసి తమ గ్రామంలో సుమారు 300 మంది పేద వారికి ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని తెలిపారు. ఇంతకు ముందు వీరి పేరున అక్రమంగా స్థలాలు పొందడం మూలంగా లబ్ధి దారులుగా నమోదు కాలేదని దీనిపై విచారణ జరిపించాలని కోరారు.

# స్పందనకు 827 దరఖాస్తులు

విశాఖపట్నం: సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 827 అర్జీలు, ఫిర్యాదులు సమర్పించారు.

జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆర్. గోవిందరావు జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.డి. మిల్టన్ పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.



# విజయభాను సంపాదకీయం

## వ్యవస్థలను తట్టుకుని నిలబడిన బంధం

మనిషికీ భూమికీ ఉన్న సంబంధం గ్రామంలో వ్యక్తమైనంత స్పష్టంగా పట్టణాల్లో వ్యక్తం కాదు. ఏ భాషా సాహిత్యాన్ని పరిశీలించినా గ్రామీణ జీవన నేపథ్యం నుంచి వచ్చిన రచయితలే ఎక్కువ. ఎరుక ఏర్పడినప్పటి నుంచి ప్రకృతితో, భూమితో ప్రత్యక్ష సంబం ధం వల్ల కలిగే ఇష్టం, వాటితో దూరం సంభవించినప్పుడు పడే క్షోభ, వాటి గురించిన ఆరాటం ప్రతి మనిషిలో భావోద్వేగాలు కలిగిస్తాయి. అటువంటి తీవ్ర ప్రకంపనల నుంచే రచయిత ఆవిర్భవిస్తా డు. బహుశా పట్టణ రచయిత కంటే గ్రామీణ రచయితలు పొందే ఘర్షణ ఎక్కువ కావచ్చు. ప్రకృతి, కాలాలు, ఋతువులు ఎంత సహజమైనవో, సున్నితమైనవో అంతే సహజ సున్నితత్వంతో స్పందించే స్వభావం కలవాడే రచయితవు తాడు.మనిషిలోని వివిధ సంఘర్షణలను సజీవంగా చిత్రించగల శక్తి మిగతా ప్రక్రియల కంటే కథకే ఎక్కువ. కవిత్వం అనుభూతి ప్రధానం కాగా, కథ సంఘర్షణ ప్రధానం. సన్నివేశం, సంఘర్షణ, సంభాషణ కథలో ఒదిగినంత బలంగా మరోప్రక్రియలో సాధ్యం కావు. నవల ఉన్నా దాని పద్ధతి విస్తృతి. ఎదుటి వ్యక్తిలో ఆసక్తి రేకెత్తించడంలో, ఆకట్టుకోవడంలో కథ పదునైంది, ప్రబలమైంది.వర్తమాన గ్రామీణ జీవన సంఘర్షణలను పదునైన కథలుగా మలిచి అందిస్తున్న ప్రతిభావంతుడైన రచయిత డాక్టర్ వెల్దండి శ్రీధర్. సున్నిత హృదయాలలో పొరల్ని అతలాకుతలం చేసే పన్నెండు కథల సంపుటి పుంజీతం. కథలన్నీ గ్రామీణ నేపథ్యంతో చిత్రించినవే. ఛిద్రమవుతున్న జీవన కల్లోలాలకు అద్దం పట్టినవే. చదవటం మొదలు పెట్టిన తర్వాత కథలు మనల్ని విడిచి పెట్టవు.చెయ్యిపట్టుకొని గ్రామాలకు తీసుకెళ్లుతాయి. విధ్వంసమవుతున్న విపరీత దృశ్యాలను చూపెట్టి ఆర్ద్రపరుస్తాయి, ఆలోచింపజేస్తాయి.గ్రామమంటే వ్యవసాయం. భూమి, రైతు. యుగాల ఎడతెగని జీవనబంధం. ఎన్నో ఒడిదొడుకుల్ని, వ్యవస్థలను తట్టుకుని నిలబడిన బంధం. ప్రపంచీకరణలో ఆ సంబంధం తారుమారై విచ్ఛిన్నమవుతున్న తీరు కన్నీరు మిగులుస్తుంది. పొక్కిలి, సజీవదహ నం, పుంజీతం కథల్లో రచయిత చిత్రించిన జీవన సంఘర్షణలన్నీ వర్తమాన విషాదాలే. రైతు చెమటోడ్చి పండించిన పంటకు మార్కెట్ లేదు. భూమికి మార్కెట్ ఏర్పడి ధర పలుకుతుంది. ట్రాక్టర్ పనికి కుదిరి క్వారీలో పనిచేసి స్టోన్ క్రషింగ్ డస్టుతో ఊపిరితిత్తులు చెడిపోయిన కుటుంబం అగాథమై కూలికెళ్లలేక కూలిపోయిన దేవయ్య కథ పొక్కిలి. వరి గొలుసు పెట్టే దశలో నీరులేక, కరెంటు లేక పంట ఎండిపోతే, ఎండిన చేను కాలబెట్టి గడ్డివాము మంటల్లో దూకి బూడిదైన అయిలయ్య, పొలం బూడిదై బతుకు బూడిదైన బూదవ్వల సంసారం సజీవ దహనం. నగర వ్యాపారుల స్వార్థానికి ఊరు ఊరే సెజ్‌గా, ఫామ్‌గా, విరాగి వెంచర్‌గా మారిన విపరీ తం పుంజీతం. ఏ కథ చదివినా ఏదో విషాదం వెంటాడుతూ ఉంటుంది. శ్రీధర్ కథలు, పాత్రలు, సన్నివేశాలు, సంఘర్షణలు అన్నీ వర్తమాన జీవన సంక్షోభం నుంచి రూపుదిద్దుకున్నవే. హృదయమున్న ఏ రచయితా ఇప్పటి విచ్ఛిన్న కాలసందర్భం నుంచి తప్పించుకోలే డు. ఎంత భావుక ఏకాంత ప్రపంచం సృష్టించుకున్నా, కన్నుగానని కాల్పనికతలో తలమునకైనా ఏ పార్శ్వంలోంచో వాస్తవికత చొరబడక తప్పదు. వర్తమానాన్ని వదిలేసిన ఏ రచయిత అక్షరాలలో ప్రాణం తొణికిసలాడదు. శ్రీధర్ అట్లా కాదు. గ్రామం నుంచి వచ్చిన రచయిత. వర్తమాన పరిణామాలను అందుకున్న రచయిత. మారుతున్న పరిస్థితుల పట్ల, మానవ సంబంధాల పట్ల, మనస్తత్వాల పట్ల పట్టింపు ఉన్న రచయిత. బాధ్యత ఎరిగిన రచయిత. అందువల్లే ఈ కథల్లోని పాత్రలన్నీ సజీవంగా సాక్షాత్కరిస్తాయి. సంపుటిలోని మొదటి కథ అమృత వర్షిణి చివరి కథ లోలోపలి విధ్వంసం రెండూ నగర జీవితాల్లోని యాంత్రికతను ప్రతిబిం బిస్తాయి. అమృతవర్షిణిలో స్త్రీ, పురుష సంబంధాల్లో ప్రవేశించిన యాంత్రికత అవసరం వాటి పర్యవసానాలు ఎయిడ్స్‌గా చిత్రించినా పరిష్కారంగా ఎయిడ్స్ కేర్ హోంను చూపించి రచయిత బాధ్యతాయుత వైఖరిని ప్రదర్శించటం శ్రీధర్ ప్రత్యేకత. లోలోపలి విధ్వంసంలో సాంకేతిక విప్లవం కంటే మానవీయ సంస్కృతి ఔన్నత్యాన్ని, ప్రకృతి ధర్మాన్ని వివరించాడు. నాలుగు కోట్ల పిడికిళ్లు, మరణమృదంగం రెండు కథల్లో తెలంగాణ బతుకుల్లో నెలకొన్న దైన్యాన్ని చిత్రించినప్పటికీ శిల్పరీత్యా ఈ కథలు భిన్నమైనవి. రెండింటిలో కొత్త శిల్పాన్ని తీర్చిదిద్దాడు. నాలు గు కోట్ల పిడికిళ్లు కథ పది దృశ్యాలుగా రూపొందింది. ఆదిలాబాద్ (అడవి మీద అధికారం), మెదక్ (నీళు కోల్పోయిన భూమి), నల్లగొండ (ఫ్లోరోసిస్ అంగవైకల్యం), పాలమూరు (వలస కూలి బోరుబావిలో పాప), ఖమ్మం (గొర్లవ్యాధి), రంగారెడ్డి (సెజ్ బాధితులు), హైద్రాబాద్ (నిరుద్యోగ ఉస్మానియా), కరీంనగర్ (దుబా యి శవాలు), నిజామాబాద్ (ముస్లిం పేదరికం), వరంగల్ (నీళ్లు లేని చెరువులు) ఇట్లా పది సన్నివేశాలు వాటి నుంచి ఉద్భవించిన తెలంగాణ రాష్ట్ర నినాదం విశేష కథన శిల్పం తీర్చిన కథ.

# డయల్ యువర్ కలెక్టర్‌కు 19 వినతులు



శ్రీకాకుళం: డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 19 వినతులు వచ్చాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగర మండలం మగ్గూరు నుండి పి.పవన్ ఫోన్ చేసి మాట్లాడుతూ భర్తలు ఉన్న మహిళలు ఒంటరి మహిళ పింఛన్లు అందుకుంటున్నారని, నిజమైన ఒంటరి మహిళలకు పింఛను మంజూరుచేయలేదని ఫిర్యాదు చేస్తూ, బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వీరఘట్టం మండలం తలగాం నుండి యు.ఎర్రప్పయ్య మాట్లాడుతూ తనకు ప్రతీ నెలా అందుతున్న వృద్ధాప్య పింఛను నిలుపుదల చేసారని, కావున పింఛనును పునరుద్ధరించాలని కోరారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొడాపల్లి నుండి కె.దుర్గా మాట్లాడుతూ తన రేషన్ కార్డు శ్రీకాకుళం నగరప్రాంతానికి బదిలీచేయాలని దరఖాస్తు చేసి మూడేళ్లు అయినప్పటికీ ఇంతవరకు బదిలీకాబడలేదని ఫిర్యాదు చేసారు. ఎచ్చెర్ల మండలం తమ్మినాయుడుపేట నుండి బి.సత్యవతి మాట్లాడుతూ తనకు ఇళ్లు కావాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంతవరకు మంజూరుచేయలేదని ఫిర్యాదు చేసారు. జి.సిగడాం మండలం టంకాల దుగ్గివలస నుండి కె.రామలక్ష్మి మాట్లాడుతూ తన ఆధార్ కార్డు ప్రక్క గ్రామానికి చెందిన భూములకు సీడింగ్ అయిందని, కావున దానిని తొలగించి తన భూములకు ఆధార్ సీడింగ్ చేయాలని కోరారు. కోటబొమ్మాళి మండలం మాసాహెబ్ పేట నుండి బి.రవికుమార్ ఫోన్ చేస్తూ రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయాలను ప్రక్క గ్రామానికి మార్చాలని చూస్తున్నారని, కావున బాధ్యులపై తగు చర్యలు తీసుకొని తమ గ్రామంలోనే వాటిని ఏర్పాటుచేయాలని కోరారు. టెక్కలి నుండి పి.చిట్టెమ్మ మాట్లాడుతూ సర్వే నెం.393లోని తన షాపు ప్లానింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంతవరకు మంజూరుచేయలేదని ఫిర్యాదు చేసారు. కోటబొమ్మాళి మాసాహెబ్ పేట నుండి బి.గణేశ్ మాట్లాడుతూ తమ గ్రామంలోని స్మశానవాటికకు రహదారి సదుపాయం లేదని, దాన్ని కల్పించాలని కోరారు. ఇచ్ఛాపురం నుండి యల్.మంజుల మాట్లాడుతూ అనుమతిలేకుండా ప్రైవేటు బస్సులు తిరుగుతున్నాయని, బాధ్యులపై తగు చర్యలు తీసుకొని వాటిని నిలుపుదల చేయాలని కోరారు. వంగర మండలం దేవకీవాడ నుండి వి.వెంకటరమణ మాట్లాడుతూ తమ వద్ద ఉన్న ధాన్యాన్ని ఎవరూ కొనుగోలు చేయడంలేదని ఫిర్యాదు చేసారు. నరసన్నపేట నుండి డి.నారాయణరావు ఫోన్ చేస్తూ పింఛను మంజూరులో జాప్యం జరుగుతుందని, కావున దానిని పరిశీలించి సకాలంలో పింఛను అందేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నరసన్నపేట మండలం కామేశ్వరీపేట నుండి యన్.చంద్రరావు మాట్లాడుతూ రైతు భరోసా డబ్బులు ఇంతవరకు తన ఖాతాలో పడలేదని, ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కళ్యాణ చక్రవర్తి, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.కూర్మారావు, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు టి.వేణుగోపాల్, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి జి.చక్రధరరావు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం.చెంచయ్య, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.వి.ఆదిత్యలక్ష్మీ, బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, యస్.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు సిహెచ్.మహాలక్ష్మి, జిల్లా సరఫరా అధికారి జి.నాగేశ్వరరావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎ.కృష్ణారావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న డీ వార్మింగ్ డే



శ్రీకాకుళం: రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము - పాఠశాల ఆరోగ్య పథకంలో భాగంగా 10వ తేదీన వార్మింగ్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎం.చెంచయ్య అన్నారు. డీ వార్మింగ్ డే నిర్వహణ పట్ల జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రలు (ఆల్బెండజోల్ - 400 మీ.గ్రా.) నమిలి తినిపించడం జరుగుతుందని చెప్పారు. డీ వార్మింగ్ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. అంగన్వాడి కేంద్రములలో 1 నుండి 2 సం.ల వయస్సు చిన్నారులకు అర మాత్ర, 2 నుండి 5 సం.ల వయస్సు చిన్నారులకు ఒక మాత్ర నమిలి తినిపించడం జరుగుతుందని అన్నారు. 2 సంవత్సరాల పైబడిన వారికి ఒక మాత్ర ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రలు (ఆల్బెండజోల్ -400 మీ.గ్రా.) సమిలి తినిపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్దేశించిన ప్రణాళిక పద్ధతిలో కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఉదయం కార్యక్రమంలో చేతులు శుభ్రం చేసుకోవడం, వ్యక్తి గత పరిశుభ్రత పై అవగాహన కలిగిస్తామని చెప్పారు. మధ్యాహ్నం భోజనం తరువాత ప్రతి విద్యార్థికి ఒక మాత్ర (ఆల్బెండజోల్ 400 మీ.గ్రా.) నమిలి తినిపించడం జరుగుతుంది. మాత్ర రూపంలో తీసుకోవడం వలన ప్రయోజనం ఉండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యా శాఖ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొంటున్నారని చెప్పారు.జిల్లాలో మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు 4,042 ఉన్నాయని తెలిపారు. ఈ విద్యా సంస్థలలో 4,39,488 మంది విద్యార్థులు, బడికి వెళ్ళని పిల్లలు 5178 మంది,

అంగన్వాడి కేంద్రాల్లో 1-5 సం.ల పిల్లలు 1,25,373 మంది వెరసి 5,70,039 మంది చిన్నారులు ఉన్నారని వారికి డీ వార్మింగ్ మాత్రలు పంపిణీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి పర్యవేక్షణలో అన్ని పాఠశాలలకు 7వ తేదీ నాటికి మాత్రలు పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి పాఠశాలకు ఒక ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షకునిగా నియమించామని చెప్పారు.

గ్రామాలలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు మరియు స్వచ్ఛంద సేవా సంఘాల వారుకార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మండల పరిధిలో పి.హెచ్.సి.వైద్యాధికారి, ఎం.పి.డి.ఒ. ఎం.ఇ.ఒ., సి.డి.పి.ఒ, సి.ఆర్.పిపర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ మాత్రలు వేసుకొనడం వలన ఏవిధమైన ఔషధ దుష్పరిణామాలు ఉండవని అన్నారు.

జిల్లా స్థాయిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము జిల్లా సమన్వయ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, జిల్లా విద్యాశాఖాధికారి, సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ అధికారి, ఐ.సి.డి.ఎస్ పథకసంచాలకులు ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. 11వ తేదీన మాప్ అప్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రక్త హీనతకు నులి పురుగుల నివారణ అతిముఖ్యమని అన్నారు.

ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి జి.జయదేవి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డా మెండ ప్రవీణ్, డా .నరేష్ కుమార్, డా కృష్ణ మోహన్, డా.బి.సూర్యారావు, మెప్మా పిడి ఎం.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలు సత్వర పరిష్కారం

## నర్సీపట్నం ఆర్డీవో లక్ష్మీశివజ్యోతి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో శివజ్యోతి

నర్సీపట్నం : స్పందనలో వచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో భాగంగా 32 అర్జీలు వచ్చాయి. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల వాలంటీర్లు చేపట్టిన సర్వేలో వివిధ రకాల పింఛన్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను తొలగించడం జరిగిందని, సుమారు 560కు పైగా పింఛన్లను నిలిపివేశారని తిరిగ తమ పింఛన్లను ఇప్పించాలని పింఛన్‌దారులు తమ వినతిపత్రాన్ని అందజేశారు. ఆర్డీవో మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి అర్హులకు గుర్తించి తగు చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు. నాతవరం మండలం వెదురుపల్లి గ్రామస్తులు గ్రామ పంచాయతీ పరిధిలో తమకు భూములు గానీ, ఇల్లు గాని, స్థలాలు గాని లేవని ప్రభుత్వం అందజేస్తున్న ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణిలో భాగంగా తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. నర్సీపట్నం వెలమ వీధి ఐదవ వార్డుకు చెందిన ధనిమిరెడ్డి శ్రీనివాస్ తాను వికలాంగుడినని, గతంలో పింఛను వచ్చేదని ఇటీవల సర్వే తొలగించారని తిరిగి తనకు పింఛను ఇప్పించి తగు న్యాయం చేయాల్సిందిగా కోరారు. నర్సీపట్నం ధర్మసాగరంకు చెందిన సిరిపురపు ప్రసాదు సర్వే నెంబర్ 35/2 లో 0.70 సెంట్ల భూమి ఉందని, ఆన్‌లైన్ చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలని కోరారు. బలిఘట్టంకు చెందిన నేతల నూకన్న సర్వే నెంబర్ 714 -3 లో 0. 4 7 సెంట్ల భూమిలో సాగు చేసుకుంటున్నానని రైతు భరోసా పథకం కింద తన బ్యాంకు ఖాతాలో నగదు జమ కాలేదని తగుచర్యలుతీసుకోవాల్సిందిగా కోరారు. నర్సీపట్నం 5వ వార్డుకు చెందిన కాదంబరి కుమార్‌రాజు గొలుగొండ మండలం కొత్తూరు గ్రామంలో సర్వే నెంబర్ 72లో 242 చదరపు గజాల స్థలంలో తన తండ్రి రైస్ మిల్లు నడిపేవారిని గత నాలుగు సంవత్సరాల నుండి దానిపై సరైన ఆదాయం లేక మూసి వేయడం జరిగిందని, ఆ స్థలంలో ఒకరు అక్రమంగా పాక వేసుకుని ఆక్రమణ చేసుకున్నారని, ఖాళీ చేయమంటే గొడవపడుతున్నారని తగు న్యాయం చేసి తన స్థలాన్ని అప్పగించాల్సిందిగా కోరారు. నర్సీపట్నంకు చెందిన కొల్లాం వరప్రసాద్ సర్వే నంబర్ 166లో గల తన పొలంలో నర్సీపట్నం ఎక్సైజు శాఖ కార్యాలయము వారు గత 15 సంవత్సరాల నుండి పలు వాహనాలను అక్రమంగా పెట్టి తీయడం లేదని తగు చర్యల చేపట్టివాటినితొలగించాల్సిందిగా కోరారు. స్పందన కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఇంచార్జి పరిపాలనాధికారి సూర్యనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారి శిరీషరాణి, గృహ నిర్మాణ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు హాజరయ్యారు.

# వైయస్సార్ కిశోరి వికాసం పై అవగాహన




మాట్లాడుతున్న సిడిపిఒ జివి.రమణి

నర్సీపట్నం : నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో శ్రీవిద్య, ఏబిఎం డిగ్రీ కళాశాలలో సోమవారం వైయస్సార్ కిశోరి వికాసం కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణి మాట్లాడుతూ పోషకాహారం ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. అలాగే నిర్భయ యాక్టు, దిశ చట్టం, గృహ హింస, బాల్యవివాహాలు మహిళల అక్రమ రవాణాపై వివరించారు. అలాగే బాల బాలికలకు వయస్సు రీత్య శారీరక మానసికపరమైన మార్పుల గురించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య కళాశాల లెక్చలర్‌గా సత్యవేణి, దొరబాబు, ఏబిఎం కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు, కళాశాల లెక్చలర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# లింగాపురం గ్రామంలో పొలం బడి

కోటవురట్ల : కోటవురట్ల మండలం లింగా పురం గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది రైతులను ఎంపిక చేసి వారికి వ్యవసాయంలో ఖర్చును తగ్గించి ఆదాయం పెంచుకునే విధంగా పొలంబడి కార్యక్రమంలో సూచనలు చేశారు. ఎంఇఒ సత్యనారాయణ పొలంబడి యొక్క ఆవశ్యకత వివరించారు.

# పౌరోహిత్యంను బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించాలి

## ఏపి రాష్ట్ర పురోహిత బ్రాహ్మణ సమాఖ్య



విశాఖపట్నం : సమాజంలో హైందవ ధర్మాన్ని కాపాడడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న పురోహితులను గౌరవించి పౌరోహిత్యంన్ని బ్రాహ్మణ కులవృత్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య గౌరవ అధ్యక్షులు శ్రీ యామిజాల నరసింహ మూర్తి కోరారు. సోమవారం విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో ఉత్తరాంధ్ర పురోహిత బ్రాహ్మణ సమాఖ్య కన్వీనర్ శ్రీ నెమ్మలూరి శివ గణేష్ శర్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పాదిల నారాయణ మూర్తి పాల్గొని మాట్లాడారు. ఆంధ్రపరదేశ్లో ఉన్న పురోహి తులను ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నెమ్మలూరి శివగణేష్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో పురోహిత వృత్తి చేసుకొంటూ పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలు చాలా ఉన్నాయని వారిని గుర్తించి చేయూత నివ్వాలన్నారు. పురోహితుల సౌకర్యార్థం త్వరలో తమ అసోసియేషన్ ద్వారా వెబ్సైట్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పురోహిత సంక్షేమం కోసం పలు అంశాలకు సమాఖ్య తీర్మానం చేసింది. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేద బ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకోవాలని, పురోహితులకు గుర్తింపు కార్డులు మంజూరు చెయ్యాలని, ఆంధ్రప్రదేశ్లో ఉన్న పురోహిత కుటుంబాలకు ఆరోగ్య భీమా, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయాలలో గ్రామ పురోహితునికి ధర్మకర్త మండలి సభ్యునిగా అవకాశం కల్పించాలని, బ్రాహ్మణ వృత్తిని బ్రాహ్మణులను దూషించిన, కించపరిచే విధంగా మాట్లాడిన అట్రాసిటీ కేసు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మూఢమి, సున్యమాసాలలో ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీర్మానం పొందుపరిచారు. ఈ తీర్మానాలను త్వరలో ప్రభుత్వానికి అంద జేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు దోర్బుకుర్తి కర్తికేయ శర్మ, నాగబట్ల సుబ్రమణ్య శర్మ ,న్యాయపతి వంశీ కృష్ణ,నిట్టల సత్యన్నారాయణ మూర్తి తో పాటు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు




టీడీపీ విశాఖజిల్లా నగర అధ్యక్షుడుగా ఎన్నికైన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మి శివప్రసాద్, రమణ, దొడ్డి ఆనంద్, సాయి పూజా ఫౌండేషన్ 27వవార్డు మాజీ కార్పొరేటర్ వాసుపల్లి రవికుమార్, వార్డు కార్యదర్శి సారిపల్లి మహేష్, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ నగర రెల్లికులాల సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడిగా యర్రంశెట్టి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. జిజిఆర్ ఫంక్షన్ హాల్, రైల్వే న్యూకాలనీలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడిగా నీలాపు వెంకటేశ్వరరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఇసుకపల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పొడుగు కుమార్, నగర ప్రధాన కార్యదర్శి బంగారి ఈశ్వరరావు, అర్జి రాజేష్, రేవుపల్లి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలకు కంప్యూటర్లు పంపిణీ



కంప్యూటర్లు పంపిణీ చేస్తున్నఎంపిడివో మేరీరోజ్

కొయ్యూరు : మండల పరషత్తు కార్యాలయం లో సోమవారం సచవాలయాలకు కంప్యూటర్లు ఎంపీడీవో పంపిణీ చేశారు.23 సచవాలయాలకు కంప్యూటర్లు, ఒక్కకా పంచాయతీకి 20 కుర్చీలు, చొప్పున అందచేసి నట్టు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఒ రహిమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల పించన్లు, రేషన్‌కార్డులు తొలగింపు

## ఇదేనా గిరిజన ప్రజల అభివృద్ధి... సివేరి దొన్నుదొర

### ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తెలుగుదేశంపార్టీ నిరసన ర్యాలీ

అనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మండల కేంద్రంలోసోమవారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు సివేరిదొన్నుదొర,భూర్జ లక్ష్మి సమక్షంలో నిరసన ర్యాలీ జరిగింది.వై ఎస్ ఆర్ ప్రభుత్వం చేపడుతున్న రేషన్ కార్డులు.పింఛన్లు. తొలగించడం వల్ల అమాయకగిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతు న్నారని రద్దుయైన సంక్షేమ పథకాలు వెంటనే పునరుద్ధరణ చేయాలని నినాదాలు చేశారు. గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నిబంధనలు ప్రవేశపెడితే బ్రతికే పరిస్థితులు గిరిజనులు ఉండరని నాయకులు వ్యక్తం చేశారు. తొలగించిన రేషన్ కార్డులు. పింఛన్లు.తిరిగి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పర్యాటక శాఖ కాఫీ హౌస్ నుండి ర్యాలీగా బయలుదేరి వరపుసంత మీదుగా మండల పరిషత్ కార్యాలయంలో చేరుకొని మండలపరిషత్ అధికారి యు.కూర్మ రావుకి వినతిపత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జన్ని అప్పారావు, మొస్య జోగులు, బి.లక్ష్మణరావు డుంబారి నాగేశ్వరరావు శంకర్ రావు కృష్ణ, సమర్ది దొన్ను.దయానిధి తదితరులు పాల్గొన్నారు.

# బొర్రా గుహలు వద్ద పనిచేయని బియస్‌యన్‌ల్ నెట్‌వర్క్



అనంతగిరి : మండల లోగలమ బొర్రా గుహలు పర్యాటక కేంద్రమైన నాలుగు రోజుల నుంచి బీఎస్‌ఎన్‌ఎల్ నెట్ వర్క్ పని చేయడం లేదు దానికి గిరిజనులు అధికంగా ఉపయోగం లేకుండా ఉందని జన్ని అప్పారావు అన్నారు. పర్యాటకులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇకనైనా అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ పునరుద్ధరించ గలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వర్తక సంఘం అధ్యకుడుగా మడక చిన్న



అచ్యుతాపురం : వర్తక సంఘం అధ్యకుడుగా మడక చిన్న రెండొసారి ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. మండల కేంద్రమైన అచ్యుతా పురంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆల యం వద్ద ఆదివారం సాయి క్లాత్ & రెడీమేడ్ వర్తక సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో మూడు సంవత్సరాలు పాటు అధ్యకుడుగా కొనసాగిన మడక చిన్నాను రెండొసారి ఏక గ్రీవంగా ఎన్ను కొన్నారు. ఉపాధ్యక్షులుగా భవిరిశెట్టి శ్రీనివాస రావు, కార్యదర్శిగా కశిరెడ్డి సర్వేశ్వరరావు, సహ కార్యదరిగా శేశెట్టి అప్పలరాజు ఎన్నికయ్యారు.

# ఘనంగా వీరభద్రుడికి పూజలు



యానాం : యానాం గౌతమీగోదావరి తీరం శివమ్ బాత్ వద్ద సోమవారం వీరనాగదుర్గాదేవి వీరభద్రుల గద్దె ఊరే గింపు కర్నీడి సత్యవతి అద్వర్యం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీలపల్లి చెక్ పోస్టు సమీపంలోని నాళం వెంకటేశ్వర రావు కొబ్బరి తోటలో గత 20 సంవత్సరాలుగా నిర్వ హిస్తున్న వీరభద్రుని గద్దె కార్యక్రమంలో భాగంగా విశేషపూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, సుమారు140 మంది వీరభద్రులతో భక్తుల సమక్షంలో మేళతాళాల మధ్య శివమ్ బాత్ నుంచి భారీ ఊరేగింపు యానాం పురవీధుల్లో నిర్వహించారు.

మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నీడి ఈశ్వరరావు, గుండా బత్తుల నాగేశ్వర రావు, నాయుడు, ప్రసాద్, దాసరి శ్రీను, బుజ్జి, మురళీ కృష్ణ ,కొల్లు నాగేశ్వరరావు, కాలా సత్తిబాబు, అది మూలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎంతో ఉపయోగం



గొలుగొండ : రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎంతో ఉపయోగం పడతాయని నర్సీపట్నం వ్యవసాయశాఖ ఏడిఎ మోహన్‌రావు తెలిపారు. ఎఎల్‌పురం గ్రామంలో సోమవారం రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా భూసార పరీక్షలు, విత్తనాలు, ఎరువులు, రసాయనాలు అమ్మకం, రైతులకు పొలంబడిపై శిక్షణ తరగతులు వంటి కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు వ్యవసాయశాఖ సిబ్బంది అందుబాటులో ఉండి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ మధుసూధనరావు, పంచాయతీ కార్యదర్శి అప్పారావు, లగుడు మురళీకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# దిగువ శోభ గ్రామస్తుల అభ్యర్థనను పరిశీలించి న్యాయం చేస్తాం

## అనంతగిరి ఎమ్మార్వో వెంకట వరప్రసాద్ హామీ

అనంతగిరి : మండల కేంద్రంలో ప్రభుత్వం అనంతగిరి గ్రామస్తులకు ఇండ్ల పట్టాలు గిరిజన లబ్ధిదారులకు మంజూరు చేసియున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొలతలు వేసి గతవారం లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. దిగువ సోభ గ్రామస్తులు వచ్చి మా గ్రామమునకు రోడ్డు తగ్గించి వాళ్లకుఇండ్ల స్థలాల్లో కలిపారని తహసీల్దార్‌కి విన్నవించుకోవడం జరిగింది సదరు అధికారి స్థలంలోకి గ్రామస్తులను కూడా తీసుకెళ్లి ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ బూరిజ లక్ష్మి జన్ని అప్పారావు, మొసియా జోగులు దొన్నుదొర మాస్టర్, దిగువ సభ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



దిగువ శోభగ్రామంనకు వెళ్లే రహదారిని పరిశీలిస్తున్న దిగువ శోభ గ్రామస్తులు, అనంతగిరి తహసీల్దార్, వెంకట వరప్రసాద్

# వైభవంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం : వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో వైదిక సాంప్రదాయ రీతిలో శ్రీ గీతాభవన్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా కోటి కుంకుమార్చనలో భాగంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ హాజరైనారు. అనంతరం ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ లోకకళ్యాణార్థం నిర్వహించే ఇటువంటి వైదిక కార్యక్రమాలు సర్వులకు విజయాన్ని కలిగిస్తాయన్నారు. అమ్మవారి దయ పొందే దిశగా ప్రతిఒక్కరూ నడవాలన్నారు. అమ్మవారిని ఆరాధించడం వలన మంగళకరమైన సౌభాగ్యదాయకమైన, సంతోషకరమైన జీవితాన్ని పొందగలమని తెలిపారు. వైదిక ఆగమ సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో శాస్త్రోక్తంగా కుంకుమార్చనలు నిర్వహించడమైనది. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించి శ్రీ లలితా సహస్రనామాన్ని సామూహికంగా పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి దూప, దీప, నైవేద్యములు, మంగళ హారతి, మంత్రపుష్పములు భక్తితో సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్. విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి.జగన్‌మోహన్‌రావు, ప్రముఖ ఆధ్యా త్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎం.వనజాదేవి, కోశాధికారి జి.వి.ఆర్. ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదం వితరణ చేయడమైనది.

# అప్పన్న ఆలయం పురాతన ఆలయం

## ఆంధ్ర తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : తమిళ సై

సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనారసింహ స్వామివారిని తెలంగాణ గవర్నర్ తమిళ సై సుందర్ రాజన్ మరియు టీటీడీ చైర్మన్ వై వీ సుబ్బా రెడ్డి సోమవారం నాడు వేరు వేరుగా దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి సింహాచలం దేవస్థానం ఈఓ ఎం.వెంకటేశ్వరరావు మేళ తాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా . అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమ గోత్రనామా లతో ప్రత్యేక పూజలు చేయించారు.దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ కార్యనిర్వాహణాధికారి వీరికి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.



అప్పన్న సేవలో తెలంగాణ గవర్నర్ తమిళ సై మరియు టీటీడీ చైర్మన్ వై వీ సుబ్బారెడ్డి

అనంతరం గవర్నర్ తమిళ సై మీడియాతో మాట్లాడుతూ...

అప్పన్న ఆలయం పురాతన ఆలయాలలో ఒకటి అని స్వామి వారి దర్శనం ఎంతో సంతోషంగా ఉందని ప్రత్యేకంగా ఆండాళ్ అమ్మవారిని దర్శించడం ఆనందంగాఉందని ఆంధ్ర తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నాను అని ఆమె తెలిపారు.

# కీ.శే.మల్లిడి సత్యవతమ్మ జ్ఞాపకార్థం

## పలు ఆశ్రమాలలో వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ







విశాఖపట్నం : కీ.శే.మల్లిడి సత్యవతి జ్ఞాపకార్థం సోమవారం 25వవార్డు, వాడవీధి, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు చీరలు, పంచెలు, బనియన్లు, తువ్వాళ్ళు, సబ్బులు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.
మరియు సద్గురు సేవాశ్రమం (ఉచిత వృద్ధాశ్రమము, రామయోగి అగ్రహారం) లో వృద్ధులకు దుప్పట్లు, తువ్వాళ్ళు, సబ్బులు, స్వీట్లు పంపిణీ చేశారు.

# కష్టకాలంలో మిత్రుడికి ఆసరాగా నిలిచిన స్నేహితులు

అనకాపల్లి : తమతో చదువుకున్న మిత్రులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు 23 ఏళ్ల తరువాత వారింటికి వెళ్లి ఆర్థిక సాయం చేసి ఆదర్శంగా నిలిచారు. అనకాపల్లి పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన వారు నేడు పలు ప్రాంతాల్లో వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు. పూర్వ విద్యార్థుల బృందం ఆదివారం మండలంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశానికి కొందరు రాకపోవడంతో వారి గురించి వాకబు చేసారు. దీంతో వారిలో ఐదుగురు పలు రకాల ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకున్నారు. అప్పటికప్పుడు రూ.50వేలు సమీకరించుకొని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అందజేసారు.తమ వంతు సహాయ సహకారాలను అందజేస్తామని గొర్లి శేఖర్ పల్లె సుధాకర్, గోవాడ నూకేష్, డొక్క జగదీశ్వరరావు,ఉమా మహేష్, గుప్తా, శశి తదితరులు తెలిపారు.



# వినియోగదారులకు నాణ్యమైన వంటకాలు అందించాలి

### కబాబ్ కేఫ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు యువజన సంక్షేమ శాఖ మంత్రి అవంతి శ్రీనువాసరావు




కంచరపాలెం : వినియోగదారులకు నాణ్యమైన వంటకాలు అందించాలని రాష్ట్ర పర్యాటక సాంస ృతిక మరియు యువజన సంక్షేమ శాఖ మంత్రి అవంతి శ్రీనువాస రావు పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 39 వ వార్డు పరిధి ఆర్ .అండ్.బి కూడలి అప్పయ్య నగర్ వద్ద కబాబ్ కేఫ్ మల్టిపుల్ రెస్టారెంట్ ను సోమవారం మద్యాహ్నం ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనువాస రావు మాట్లడుతూ వినియోగ దారులకు అందించే వంటకాల్లో నాణ్యత పాటిస్తే వినియోగ దారుల మన్ననలు పొందుతారని నిర్వాహకులకు రెస్టారెంట్ సూచించారు. అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో నాణ్యమైన ఆహర పదార్ధాలు తమ రెస్టారెంట్ లో లభిస్తాయని కబాబ్ కేఫ్ మల్టిపుల్ రెస్టారెంట్ నిర్వాహకుడు వెంకటేష్ తెలిపారు. అంతకుముందు కార్యక్రమంలో ముఖ్య అథుధులుగా హజరైన మంత్రి అవంతి శ్రీనువాస రావు, విశాఖ ఎంపి ఎం.వి.వి. సత్యనారాయణ, వైసీపి ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె రాజు జ్యోతి ప్రజ్వలన చేసి కబాబ్ కేఫ్ రెస్టారెంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపి వార్డు నాయకులు పప్పల సునీతా చల్ల ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 5వ తేదీన శ్రీశ్రీశ్రీ లీలా మాధవస్వామి

# వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు



కంచరపాలెం : ఈ నెల 5వ తేదిన శ్రీశ్రీశ్రీ లీలా మాధవస్వామి, వేణుగోపాలస్వామి కల్యాణ మహొత్సవవేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ముఖ్య అతిధిగా విచ్చేసిన సంఘ సేవకులు, అధ్యాత్మిక వేత్త ననవల బంగారురాజు తెలిపారు. ఈ మేరకు లీలా మాధవస్వామి కల్యాణ మహొత్సవ గోడ పత్రికను మాధవధార వద్ద లీలా మాధవస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ మహొత్సవాలకు అత్యంత ప్రాముఖ్యత ఉందని అన్నారు. పూర్వము నుండి మాధవధార గ్రామ ప్రజలసహయ సహకారాలతో ప్రతి యేటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కల్యాణ మహెరాత్సవాలకు భక్తులు హజరయి స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. అదేవిదంగా సింహచల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి, దేవాదాయ శాఖ మంత్రితో మాట్లాడి మాధవస్వామి దేవాలయం అభివృద్ధి చేయ్యాలనికోరనున్నట్లు తెలిపారు. రహదారులు, కాలువలు, జలధార మరమత్తులు నిర్వహించాలని కోరినట్లు వివరించారు. మాధవధార గ్రామప్రజలు ఇక్కడ ఉన్న తోటల ఫల సాయంతో జీవనం సాగిస్తుంటారని 5 యేళ్ళకు ఒకసారి తోటల ఫలసాయంకువేళం వేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవధార నివాసితుల సంఘం కార్యదర్శి ననపల పాండురంగారావు, లీలా మాధవస్వామి అర్చకులు సనపల రవీంద్రకుమార్, సనపల వరహనరసింహం. మాధవధార గ్రామ ప్రజలు మూల అప్పారావు, సనపల వెంకటరావు, పూజారి ఉదయకుమార్, మూల రాము,నంబాళ్ళ లక్ష్మణరావు, దేవాస్థానం కరోడ వై.నాయుడు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉప్పాడి ఓఎన్‌జిసి సైట్లో క్రూడాయిల్ లీక్

### - ఊరుదాటి తరలివెళ్ళిన గ్రామస్థులు - కోనసీమ గుండెల్లో గ్యాస్ గుబులు





క్రూడాయిల్ లీక్ ను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీసుకువచ్చిన భారీ యంత్రాలు

కాట్రేనికోన(తూ॥'గో జిల్లా) : కాట్రేనికోన మండలం ఉప్పాడి గ్రామంలో ఆదివారం సాయంత్రం 4గంటల సమయంలో ఓఎన్‌జిసి సైట్లో రిగ్గు వద్ద మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు క్రూడాయిల్ లీక్ అయ్యింది. లీక్ యొక్క ప్రెసెర్ ఎక్కువ అవ్వడంతో ఒక్కసారిగా పెద్ద పెద్ద భారీశబ్దం గ్రామంలో వినిపించింది.గ్రామ పరిధి చిట్టిచెరువు,ఐనాపురం,సావరం, గొరగరమూడి ఉప్పాడి ప్రాంతాల్లో కిరోసిన్, డీజిల్, పెట్రోల్, కలిసిన వాసన వస్తుండటంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు.పోలీసులు స్పందించి గ్రామంలో ఎవరినీ పొయ్యి వెలిగించరాదని, విద్యుత్ ఉపయోగించరాదనీ ప్రచారం చేశారు.ఉప్పాడి లో ప్రజలువెంటనే ఊరును కాలీచేసి తమకు దూరప్రాంతాల్లో ఉండే బంధువుల ఇంటికి వెళ్లి తలదాచుకున్నారు. కాట్రేనికోన మండలంకు ఎవరినీ రానివ్వకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఘటనా స్థలానికి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నయీమ్, కలెక్టర్ మురళీధర్ రెడ్డి వచ్చి పరిస్థితిని పరిశీలిస్తున్నారు. గ్రామస్థులు మాత్రం దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.గ్రామస్థులు తమ బంధువుల ఇంటి వద్ద ఉన్నప్పటికీ భయపడుతునే ఉన్నారు. ఉప్పాడి లో క్రూడాయిల్ ఫైర్ అయితే తమ ఇళ్ళు, కొబ్బరిచెట్లు, పంట పొలాలు, ముఖ్యంగా పశువులూ ఏమైపోతాయోనన్న ఆలోచనలో భయాందోళనలో ఉన్నారు. గతంలో నగరంలో జరిగిన సంఘటన జరిగితే కాట్రేనికోన కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే ఉప్పాడి గ్రామంలో ప్రజలు అయోమయంలో ఉన్నారు. కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. ఎక్కడ ఉండాలో ఏమి చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. సంఘటన జరిగి 30 గంటలకు పైగా అయినా గ్యాస్ లీక్ ను అరికట్టలేకపోవడంతో ఉప్పాడి గ్రామస్థులు పరిస్థితి నడిరోడ్డుమీదే ఉంది. ఈ సంఘటన పై ప్రజలను ఉప్పాడి వెళ్ళకుండా ఉండేందుకు అమలాపురం డీఎస్పీ షేక్ మాసుమ్ భాషా, కాట్రేనికోన ఎస్సై సంపత్ కుమార్ సిబ్బంది పోలీసులు ఆధ్వర్యంలో రహదారి బ్లాక్ చేశారు. పోలీసులు ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు. ఉప్పాడి ఓఎన్‌జిసి సైట్లో క్రూడాయిల్ లీక్ ను అదుపులోకి తీసుకువచ్చేందుకు ముంబై నుంచి బ ృందం వచ్చి క్రూడాయిల్ లీక్ ను అదుపు చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా తూర్పుగోదావరి జిల్లా కాట్రేనికోన మండలం ఉప్పాడి గ్రామంలో ఓఎన్‌జిసి సైట్లో క్రూడాయిల్ లీక్ ను అరికట్టేంతవరకూ గ్రామప్రజలు ఊరిలోకి వచ్చి ఊపిరి పీల్చుకునే పరిస్థితి లేదు.

# తహశీల్దార్ కారును అడ్డగించిన మామిడిపాలెం గ్రామస్తులు



అనకాపల్లి: ఉగాది నాటికి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న భూ సేకరణకు గ్రామాల వారీగా గ్రామ సభలు ఏర్పాటు చేసి అక్కడి ప్రజల అభిప్రాయాలను తీసుకోవడానికి ఏర్పాటు చేస్తున్న గ్రామ సభల్లో భూ సేకరణకు తీవ్ర వ్యతిరేకత వ్యకమవుతుంది. మండలంలోని మామిడిపాలెం గ్రామంలో సోమవారం జరిగిన గ్రామ సభలో భూసేకరణ ఎందుకు, ఎవరి కోసం అనే విషయాలను ఆర్డీఓ సీతారామారావు వివరించారు. అయినప్పటికీ కొంత మంది గ్రామస్థులు భూసేకరణకు తాము అంగీకరించామని, మరి కొంత భూసేకరణకు అంగీకరిస్తున్నట్లు చెప్పారు. అమరావతితో రాజధాని పేరుతో రైతుల దగ్గర భూములు తీసుకుని వారిని ప్రభుత్వం మోసం చేసిందని ఇప్పుడు విశాఖలో రాజధాని పేరుతో భూసేకరణ చేస్తే దానికి అంగీకరించామని, నిరసన తెలిపారు. ఆర్డీఓ మాట్లాడుతూ, రాజధాని కోసం భూ సేకరణ కాదని ఇల్లులేని నిరుపేదలకు ఉగాది రోజు స్థలం ఇవ్వడానికి మాత్రమే భూ సేకరణ అని చెప్పినా సరే కొంత మంది గ్రామస్థులు పట్టించు కోకుండా నిరసన తెలిపారు. కాగా సమావేశం నుండి కారులో వెళ్లడానికి బయల్దేరిన తహశీల్దార్ ప్రసాద్‌రావు కారును గ్రామస్థులు అడ్డగించి భూసేకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష : మంత్రి మల్లాడి



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో జరుగుతున్న అభివ ృద్ధి పనులు , ప్రజా సమస్యలు తదితర అంశాలపై పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సోమవారం యానాం శివారు ప్రాంతమైన గిరియాంపెట గ్రామం లోని ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా ఆధ్వర్యంలో ప్రజా పనుల శాఖ, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ, రెవెన్యూ, పోలీస్ ,మత్యశాఖ ఆది ద్రావిడ శాఖ తదితర శాఖల అధికారులతో మంత్రి మల్లాడి సమీక్ష సమావేశం నిర్వహించారు పెండింగ్లో ఉన్న అభివ ృద్ధి పనులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజాసమస్యలు తదితర అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదికారులకు సూచించారు గ్రామాల వారీగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా గ్రామాల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన అన్నారు ఈ సందర్భంగా పలువురు సూచించిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, ఎఇ రాము జేఇలు , ఎస్పి భక్తవత్సలం, డిప్యూటీ తాసిల్దార్ సత్య నారాయణ, ప్రజా పనుల శాఖ ఈ ఈ రాందాస్ జేఇలు ,విద్యుత్ శాఖ ఎఇ రాఘవులు, జేఇ మూర్తి , మత్యశాఖ గొంతయ్య, లంక విద్యా సాగర్ లంక లోవరాజు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

### పరిశ్రమలు తెరిపించడానికి

# ప్రభుత్వాలు చొరవ చూపాలి




పెద్దాపురం : మూతపడుతున్న పరిశ్రమలు తెరిపించడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.రాజ్ కుమార్ అన్నారు. గిరిజా పవర్ ప్లాంట్ వర్కర్స్ యూని యన్ విస్తృత సమావేశం సిఐటియు నాయకులు క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్ధిక మాంద్యం నేపద్యంలో, జిఎస్.టి వచ్చిన తరువాత పరిశ్రమలు ఒక్కొక్కటిగా మూతపడు తున్నాయని అన్నారు. మూతపడుతున్న పరిశ్రమలను తెరిపించడానికి పరిశ్రమలు చొరవ చూపడం లేదని అన్నారు. బడా బాబులకు, కార్పోరేట్లకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు చిన్న మద్య తరగతి పరిశ్రమలను ఆదుకోవడంలో ముందుకు రావడం లేదని అన్నారు. పరిశ్రమలు మూతపడు తుండడంతో కార్మికులు రోడ్డున పడాల్సివస్తుందని అన్నారు. పనులేక కొనుగోలు శక్తిపడిపోయి కార్మికులు అనేక అవస్దలు పడుతున్నారని అన్నారు. పరిశ్రమల్లో కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ లు అమలు చేయాలని కోరారు. నేటికి కనీస వేతనాలు అమలు శ్రద్ద చూపించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సిఐటియు ఉఫాద్యక్షులు నీలపాల సూరిబాబు, పిట్టా సత్తిబాబు, సత్తిబాబు, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో 12 అర్జీలు ఆర్డీవో ఎస్.మల్లిబాబు



పెద్దాపురం : సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 12 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు.వీటిలో అమ్మఒడి పథకాన్ని వర్తింపజేయాలని ఒకటి, ఎంతో కాలంగా జీవనం సాగిస్తున్న ప్రభుత్వ భూమిని స్వాధీనపరచ కుండా న్యాయం చేయమని ఒకటి,ఇళ్ల స్థలాలు ఇప్పించమని నాలుగు,భార్య పింఛన్ భర్తకు ఇప్పించమని ఒకటి,చెరువుపై కడుతున్న సచి వాలయ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఒకటి,భూ ఆక్రమణలు తొలగించాలని రెండు,ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని ఒకటి,టైల్స్ వర్కర్స్ యూనియన్ కు కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం ఇప్పించమని ఒకటి అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పై ప్రజావేదిక




గొలుగొండ : గొలుగొండ ఎంపిడిఒ కార్యాలయం వద్ద సోమవారం 2018-2019 జాతీయ ఉపాధి హామీ పథకంలో 13 కోట్ల 60లక్షలతో జరిగిన పనులపై ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాలా చోట్ల గ్రామంలో లేనివారితో పనులకు వెళ్లినట్లు చూపించి పేమెంట్లు మంజూరు అయ్యాయని తనిఖీ బృందం సభ్యులు తెలిపారు. సాలికమల్లవరం గ్రామంలో ఉపాధి హామీ పనులపై ఎటువంటి అక్రమాలు తావ్వలేదని అధికారులు వెల్లడించారు. అనంతరం ఎపిడి మల్లికార్జునరావు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో వచ్చిన ఫిర్యాదుల మేరకు ఎంత మేర నిధులు దుర్వినియోగం జరిగాయో సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఎవరికైనా న్యాయం జరగని పక్షంలో విజిలెన్స్ బృందం సభ్యులకు ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పి శ్రీనివాస్, క్లస్టర్ ఎపిడి శ్రీనివాస్, జిల్లా విజిలెన్స్ అధికారి ఉషారాణి, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, ఎపిఒ సుప్రియ, ఇసి రాధిక ఆయా గ్రామస్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు, వీల్ చైర్ల పంపిణీ

శ్రీకాకుళం: దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ జె.నివాస్ ట్రైసైకిళ్ళు, వీల్ చైర్ లు పంపిణీ చేసారు. సోమవారం స్పందన కార్యక్రమంలో తమకు ట్రై సైకిళ్ళు, వీల్ చైర్సు కావలసినదిగా కోరుతూ, దరఖాస్తు చేసిన విభిన్న ప్రతిభావంతులకు ఆ శాఖ ద్వారా ట్రైసైకిళ్ళను, వీల్ చైర్లను మంజూరు చేయడం జరిగింది. స్పందన కార్యక్రమం అనంతరం జి.రమణా రావు, కె.నవీన్, జి.లక్ష్మణ రావు, ఎస్.టి.రెడ్డి లకు ట్రై సైకిళ్ళు, జమ్మల గోవిందుకు వీల్ చైర్ పంపిణీ చేసారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ -సహాయసంచాలకులు జీవన్ బాబు జిల్లా కలెక్టర్ తో పాటు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దాసరి శ్యామ్ చంద్ర శేషుకు డాక్టరేట్

**ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి**

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాల పరిశోధక విద్యార్థి దాసరి శ్యామ్ చంద్రశేషుకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు పర్యవేక్షణలో 'పర్యావరణ హక్కు -సిద్ధాంత దృక్పధం' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాచీనకాలం నుంచి ఆధునిక కాలం వరకు తీసుకున్న జాగ్రత్తలు, పంచ తత్వాల నుంచి నేటి పర్యావరణ కాలుష్య కోరలను ఎలా అధిగమించాలో తన పరిశోధనలో వివరించారు.

1972 సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు తీసుకున్న నిర్ణయాలు నుంచి పారిస్ అగ్రిమెంట్ 2039 వరకు పర్యావరణ కారణాలతో పాటు నివారణకు పలు అంశాలను తన గ్రంధంలో పొందు పరిచారు.



సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ శివాజిపాలెంలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఇంటికి వచ్చి 2రోజులు ముందుగానే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు శారదా పీఠంలో జాతుగుతున్న కార్యక్రమానికి హాజరై అనంతరం వంశి ఇంటికి విచ్చేసారు. కార్యక్రమంలో పలువురు అభిమానులు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సత్యదేవుని సన్నిధిలో
## వచ్చే నెల 11 నుండి మహా వైకుంఠ నారాయణ యాగం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవి శ్రీ వీరవేంకట సత్యదేవుని సన్నిధిలో వచ్చే నెల మార్చి 11వ తేదీ నుండి 19వ తేదీ వరకు వారం రోజులు మహా వైకుంఠ నారాయణ యాగం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించుటకు దేవస్థానం అధికారులు విస్త్రత ప్రచారం చేస్తున్నారు.

ఈ కార్యక్రమానికి సుమారు రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా.ఈ యాగం గతంలో 30 సంవత్సరముల క్రితం నిర్వహించారు.ఈ యాగం చేయించుకునే భక్తులకు టిక్కెట్లు ధరలను రూ.5,116/- మరియు రూ.1,116/- గా నిర్ణయించారు.ఈ సందర్భంగా ఆలయ పిఆర్వో కొండలరావు మాట్లాడుతూ ఈ యాగానికి సంభందించిన ఆహ్వాన పత్రికలను ఇప్పటికే సిద్దం చేసామని,రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాగం కోసం వివిధ ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తామని తెలిపారు.

## నాయకుడి పలకరింపు.. మనసంతా పులకరింపు

### ముఖ్యమంత్రిని కలిసిన కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నం : విశాఖ శ్రీ శారద పీఠం వార్షికోత్సవాలకి విచ్చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఎయిర్ పోర్ట్ వద్ద వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీని ముఖ్య మంత్రి ఎంతో ఆత్మీయంగా పలకరించారు. కొండా రాజీవ్ గాంధీ ముఖ్యమంత్రితో మాట్లాడుతూ మీ నాయకత్వంలో చేపడుతున్న ప్రభువత్వ కార్యక్రమాలు సంక్షేమ పధకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి అని తెలియజేసారు.



విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిరి వాడలోని శారదా పీఠం వార్షిక మహోత్సవానికి హాజరైన గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని, అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి గొడ్డేటి మాధవి శివ ప్రసాద్ గారు మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా శారదా పీఠాధిపతులు మరియు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికను స్వీకరిస్తున్న దృశ్యం.

## ఆట ఆత్మవిశ్వాసంతో ఆడాలి - డా.చప్పిడి



కాకినాడ.... తూ.గో.జిల్లా జాతీయ ఫుడ్ సాల్ క్రీడలు ముగింపు వేడుకలు అనంతరం లో ఘనంగా జరిగాయి.ఆట ఆత్మవిశ్వాసంతో ఆడాలని,గెలుపు ఓటములను తేలికగా తీసుకోవాలని, పెద్దలు,ఉపాధ్యాయులు మరియు కోచ్ ల పట్ల గౌరవభావంతో ఉండాలని ఆంధ్రప్రదేశ్ మోడరన్ ఫేంటాతలన్ చైర్మన్ అలై డా. చప్పిడి.వెంకటేశ్వరరావు అన్నారు.గత నాలుగు రోజులనుండి అనంతపురం లో స్మాష్ బ్యాట్మింటన్ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ముగింపు వేడుకల్లో డా. చప్పిడి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఫుడ్ సాల్ జాతీయ కార్యదర్శి సునీల్ పూర్ణాపాత్రే విశిష్ట అతిధిగా హాజరయ్యారు.ఈ పోటీలు మోడరన్ ఫేంటాతలన్ అసోసియేషన్ ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి శ్రీకృష్ణ మరియు ఫుడ్ సాల్ అసోసియేషన్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి పర్యవేక్షణలో ఉత్కంఠగా జరిగిన పోటీలలో జాతీయ ఫుడ్ సాల్ ఛాంపియన్ షిప్ 2020 అండర్ 15విభాగంలో తమిళనాడు జట్టు ప్రధమ స్థానం లోను, పాండిచ్చేరి జట్టు ద్వితీయ స్థానంలోను గెలిచాయి.అలాగే అండర్ 17విభాగం లో మహారాష్ట్ర ప్రధమ స్థానంలోను కర్ణాటక ద్వితీయ స్థానం లోను గెలుపొందాయి. కార్యక్రమంలో స్మాష్ నిర్వాహకులు శ్రీనివాస్, మహాజన్ పాత్రో 16రాష్ట్రాలనుండి విచ్చేసిన కోచ్ లు, ట్రైనర్స్,ఆఫీసర్స్,సుమారు 260మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫుడ్ సాల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు నాందేవ్ శింగాకర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మోడరన్ పేంటాతలన్ చైర్మన్ అలై డా. చప్పిడి వెంకటేశ్వరరావు గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నీలాపాల శ్రీనివాస్, వనుం ఉపేంద్రనాథ్, శ్రీదుర్గా కనస్ట్రాక్షన్స్ అధినేత జి.యస్. ప్రసాద్,వైస్సార్సీపీ నాయకులు పొగంతం విజయభాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ సైకిల్ యాత్రికులకు కలెక్టర్ ప్రశంస

శ్రీకాకుళం, ఫిబ్రవరి 3:పర్యావరణ పరిరక్షణ నిమిత్తం సైకిల్ యాత్ర చేస్తున్న వారిని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం కోల్ కత్తా నుండి ముంబై వరకు పర్యావరణ పరిరక్షణ నిమిత్తం సైకిల్ యాత్ర చేస్తున్న తేజ చౌదరి (ఎచ్చెర్ల), రమణారెడ్డి, ( (గుంటూరు) కలెక్టరేట్ కు వచ్చారు. . ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా యంత్రాంగం తరపున వీరికి రూ.5 వేలు అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము 15 రోజులలో 3200 కి.మీ. కోల్ కత్తా నుండి ముంబై వరకు సైకిల్ పై పర్యటిస్తున్నామని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకం వలన వచ్చే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. డి.ఆర్.ఓ. వీరిని అభినందించారు.

## దేవస్థానం గోశాల నందు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం గోశాలలో గోవులకు వైద్య పరీక్షలు నిమిత్తము ఈ మధ్య కాలంలో అమలాపురం ఎరియా నందు పశువులకు లంపిస్కిన్ వ్యాది లేదా సుదోలంపి వ్యాది సోకినందున ముందస్తు చర్యగా ఈ వ్యాది గురించి అన్నవరం దేవస్థానం గోశాల సిబ్బందికి సోమవారం ఈ వ్యాది యెక్క లక్షణాలు,ఈ వ్యాది సోకిన పశువులు నుండి కీటకాలు ద్వారా గాని గాలి,నీరు వలన గాని ఈ వ్యాది సోకుతుందని,అలాగే ఈ వ్యాది లక్షణములు గుర్తించడం 4 నుంచి 14 రోజులు పడుతుందని,ఈ వ్యాది సోకిన పశువులకు అధిక ఉష్ణోగ్రత పెరిగి కళ్ళ నుండి,ముక్కు నుండి నీరు కారడం,నోటి నుండి సొంగ కారడం.ఆవులకు చర్మంపై కణితలు ఏర్పడటం వంటి లక్షణములు గురించి డా.లావణ్య,డా.ప్రసాద్,వెటర్నరీ అసిస్టెంట్ మొదలైన వారు తెలియజేసారు.ఈ సందర్భంగా డా.లావణ్య,డా.ప్రసాద్,వెటర్నరీ అసిస్టెంట్ మొదలైన వారు దేవస్థానం గోశాల నందు మరియు కొండపైన గోకులం నందు గల గోవులకు పరీక్షలు చేసి డి వార్మింగ్ వేసి రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోశాల ఏఈవో సత్యవతి,సూపరింటెండెంట్ పర్వత.నరేష్,గోశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం
## 31 రోజులకు రూ.1.12 కోట్లు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు సోమవారం నిర్వహించారు.గడచిన 31 రోజులకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,11,99,080/-(ఒక కోటి,పదకొండు లక్షల,తొంభై తొమ్మిది వేల,ఎనభై రూపాయలు)రాగా బంగారం 220 గ్రాములు,వెండి 642 గ్రాములు,యుయస్ఏ కరెన్సీ 395 డాలర్లు,సౌదీ అరేబియా మోనిటరీ ఏజెన్సీ 4 రియల్స్,సౌదీ అరేబియన్ మోనిటరీ అధారటీ 65 రియల్స్,ఆస్ట్రేలియా 20 డాలర్లు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమెన్ 300 బేసియా,నేపాల్ రాష్ట్ర బ్యాంకు 50 రూపాయలు మరియు ఇతర విదేశీ ద్రవ్యముతో పాటు రద్దయిన పాత కరెన్సీ రూ.16,500/- లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏఈవో ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు,శ్రీహరి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ ట్రయల్ రన్ షురూ..
## తప్పనున్న దశాబ్దాల ట్రాఫిక్ కష్టాలు

విజయవాడ: నిత్యం తీవ్ర ట్రాఫిక్ తో తలనొప్పిగా ఉన్న బెంజ్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ లో చిక్కుకుని ఆలస్యం గా గమ్యం చేరే బాధకు ఈ సాయంత్రం నుండి విముక్తి కలుగనుంది. బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్ మీదుగా వాహనాలను నడిపే ట్రయల్ రన్‌ని ఈ సాయంత్రం నుంచి వాహనాలకు అనుమతి ఇవ్వనున్నారు. రూ.80కోట్లతో రూపుదిద్దుకున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు

ఏలూరు వైపు నుంచి వచ్చే వాహనాలకు ఎంట్రీ దశాబ్దంన్నర తరువాత ఫలిస్తున్న స్వప్నానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి రానుంది. ఏళ్ల తరబడి చుక్కలు చూపిస్తున్న ట్రాఫిక్‌కు చెక్ పెడుతూ, దశాబ్దంన్నరగా ఊరిస్తున్న కలను సాకారం అయ్యే క్షణాలు రసనున్నాయి. అధికారికముగా ప్రారంభోత్సవం ప్రస్తుతానికి లేకపోయినా.. ట్రయల్ రన్‌తో వాహనాల రాకపోకలకు జెండా ఊపనున్నారు. త్వరత్వరగా.. బెంజ్‌సర్కిల్ మొదటి వరుస పనుల కాంట్రాక్టును దక్కించుకున్న దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థకు 2016, నవంబరులో ఎన్‌హెచ్ అధికారులు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సర్వీసు రోడ్డు వెంబడి చెట్లను తొలగించాల్సి రావటం, డిజైన్ మార్పు వల్ల మళ్లీ అలైన్‌మెంట్‌ను నిర్దేశించాల్సి రావటం వల్ల పనుల ప్రారంభానికి 8 నెలల సమయం పట్టింది. 2017, జూలైలో దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ పనులు ప్రారంభించింది. కిందటి నవంబరులో ఫ్లై ఓవర్‌ను అప్పగించాల్సి ఉండగా, ఒక్క అప్రోచ్ తప్ప ఫ్లై ఓవర్‌ను సిద్ధం చేసింది. ఎస్‌వీఎస్ జంక్షన్ దగ్గర వెంట్ ఏర్పాటు చేయాలన్న వివాదంతో చాలాకాలం పనులు ఆగిపోయాయి. లేకపోతే నిర్ణీత సమయంలోనే పనులు పూర్తయ్యేవి.ఈ రోజు ఎన్‌హెచ్ పీడీ ఏ.విద్యాసాగర్.. పోలీస్ కమిషనర్ ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలుస్తారు. అనంతరం కలెక్టర్ ఇంతియాజ్‌కు ఫ్లై ఓవర్ గురించి వివరిస్తారు. సాయంత్రం 5 గంటల తర్వాత విద్యుత్ లైట్ల వెలుగు జిలుగుల మధ్య ఫ్లై ఓవర్‌పై ట్రయల్ రన్‌ను నిర్వహిస్తారు. కోల్‌కతావైపు నుంచి చెన్నైకు వెళ్లే వాహనాలను అంటే.. ఏలూరు నుంచి విజయవాడ వచ్చే వాహనాలకు మాత్రమే అనుమతిస్తారు. రెండువైపులా ట్రాఫిక్‌ను వదలాలన్న అంశం కూడా పరిశీలనలో ఉంది. దీనిపై కలెక్టర్, పోలీస్ కమిషనర్‌తో భేటీ తర్వాత నిర్ణయం తీసుకుంటారు.

**ఏళ్ల నాటి కల**

బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్ రూపుదిద్దుకోవటానికి దశాబ్దంన్నరపైనే పట్టింది. విజయవాడ - మచిలీపట్నం నాలుగు వరుసల రోడ్డు విస్తరణ ప్రాజెక్టులో ఇది అంతర్భాగం. రూ.400 కోట్లతో దశాబ్దం కిందట బీవోటీ ప్రాతిపదికన ఎన్‌హెచ్ ఈ ఉమ్మడి ప్రాజెక్టుకు టెండర్లు పిలిచింది. అప్పట్లో కాంట్రాక్టు సంస్థలు ముందుకొచ్చినా ఈ ప్రాజెక్టును చేపట్టలేకపోయాయి. అరదశాబ్దం ఇలాగే గడిచిపోయింది. ఆ తర్వాత ప్రజల డిమాండ్ మేరకు ఈపీసీ విధానంలో టెండర్లు పిలిచారు. ఈసారి అంచనా వ్యయం రూ.700 కోట్ల వరకు పెరిగింది. భూ సేకరణతో కలిపి రూ.1,000 కోట్లు దాటింది. ఈపీసీ విధానంలో దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ టెండర్లు దక్కించుకుంది. విజయవాడ - మచిలీపట్నం నాలుగు వరుసల రోడ్డులో బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ అంతర్భాగం. దీని విలువ రూ.80 కోట్లు. జాతీయ రహదారి 16పై 760 మీటర్లుగా నిర్మించాలని నిర్ణయించారు. దీని ఆధారంగా నిర్మల జంక్షన్ వరకే వంతెన నిర్మించాలనుకున్నారు. ఎంపీ కేశినేని నాని చొరవతో ఎన్‌హెచ్ ఉన్నతాధికారులను రప్పించి క్షేత్రస్థాయిలో చూపించి ఫ్లై ఓవర్‌ను 1,470 మీటర్లకు పొడిగించారు. ఆరు వరుసల్లో సింగిల్‌గా సెంట్రల్ డివైడర్‌పై నిర్మించాల్సిన ఫ్లై ఓవర్‌ను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు వరుసలుగా నిర్మించేందుకు డిజైన్లు చేయించారు. ఐకానిక్‌గా నిర్మించేందుకు కేంద్ర సహాయాన్ని కోరారు. ఇందుకు కేంద్రం అంగీకరించకపోయినా రెండు వరుసలకు ఓకే చెప్పింది. మొదటి వరుస టెండర్లను 2015వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం పిలిచింది.

**సర్వీసు రోడ్డు లేకుండానే..**

బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్‌ను అనధికారికంగా ప్రారంభిస్తున్నారన్న ఆనందం ఒకవైపు ఉంటే.. సర్వీస్ రోడ్డును విస్తరించకుండానే జరుగుతోందన్న ఆందోళన మరోవైపు నెలకొంది. ఈ ఫ్లై ఓవర్‌ను రెండు వరుసలుగా మార్చటం వల్ల సర్వీస్ రోడ్డు వెంబడి అప్రోచ్‌ల దగ్గర భూమిని సేకరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎంతో ఖరీదైన భూములు కలిగిన బెంజ్‌సర్కిల్ దగ్గర భూ యజమానులను ఒప్పించటం చాలా కష్టం. ఈ క్రమంలో ఎన్‌హెచ్ పీడీ విద్యాసాగర్ స్వయంగా రంగంలోకి దిగి భూ యజమానులతో చర్చలు జరిపి వారి అంగీకారాన్ని పొందారు. మొత్తం 27 మంది భూ యజమానులు అంగీకార పత్రాలు ఇచ్చారు. వీరికి రూ.30 కోట్ల మేర కేంద్ర ప్రభుత్వం పరిహారం ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటివరకు నిధులు ఇవ్వలేదు. దీంతో సర్వీస్ రోడ్డును విస్తరించే అవకాశం లేకుండాపోయింది. ముందుకొచ్చిన యజమానుల స్థలాలు అప్రోచ్‌లతో దిగ్బంధమయ్యాయి. దారి కూడా లేని పరిస్థితి ఏర్పడింది. దీనిపై బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సర్వీసు రోడ్డును విస్తరించాల్సిందేనని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. కోర్టు నుంచి ఇంకా తీర్పు రావాల్సి ఉంది. ఈలోపు కేంద్రం కనికరిస్తే అధికారికంగా ప్రారంభోత్సవం చేసుకునే సమయానికైనా సర్వీసు రోడ్డును విస్తరించుకునే అవకాశం ఉంటుంది.



# లోకకల్యాణార్థమై రాజశ్యామలా యాగం

- శ్రీనివాస చతుర్వేద హవనం పూర్ణాహుతిలో పాల్గొన్న ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు.
- స్వరూపానందేంద్ర వ్యాఖ్యానంతో ముద్రించిన తత్త్వమసి గ్రంధావిష్కరణ
- పీఠ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ గవర్నర్ తమిళిసై. మంత్రి చలసాని శ్రీనివాస్ యాదవ్, రాజ్యసభ సభ్యులు సుబ్రహ్మణ్యస్వామి. విజయసాయిరెడ్డి
- స్వయం జ్యోతి మండపం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి

విశాఖపట్నం : లోక కల్యాణం కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం సుభిక్షంగా ఉండాలనే మహా సంకల్పంతో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారి పర్యవేక్షణలో ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో విశాఖ శ్రీ శారదా పీఠ వార్షికోత్సవాలు గడచిన ఐదు రోజులుగా వేద మంత్రోచ్ఛారణలు, యజ్ఞ యాగాదులతో ఘనంగా నిర్వహించారు. చివరి రోజు సోమవారం రాజశ్యామలా అమ్మవారి హెూమం, శ్రీనివాస చతుర్వేద హవనం పూర్ణాహుతితో ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ వేడుకలకు మొదటి రోజు ఒడిశ్సా అసెంబ్లీ స్పీకర్ సూర్యనారాయణ పాత్రో, హాజరుకాగా, ముగింపు ఉత్సవాలకు ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళ సై, మంత్రి చలసాని శ్రీనివాస యాదవ్, రాజ్యసభ సభ్యులు సుబ్రహ్మణ్య స్వామి (బిజెపి), విజయసాయి రెడ్డి (వైకాపా), హాజరయ్యారు. సోమవారం శారద పీఠం చేరుకున్న సీఎం వైఎస్ జగన్‌కు వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి, స్వాత్మానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకున్నారు. శారదా పీఠం ప్రాంగణంలోని రాజశ్యామల అమ్మవారికి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజల చేశారు. పీఠాధిపతులతో కలిసి జమ్మిచెట్టు ప్రదక్షిణ చేసిన సీఎం వైఎస్ జగన్.. గోమాతకు నైవేద్యం సమర్పించారు. పీఠంలో నూతనంగా నిర్మించిన స్వయం జ్యోతి మండపం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆగమ యాగశాలలో ఐదు రోజులుగా టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీనివాస చతుర్వేద హవనం పూర్ణాహుతిలో సీఎం వైఎస్ జగన్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం లోక కల్యాణార్థం విశాఖ శారదా పీఠం చేపట్టిన రాజశ్యామల యాగం పూర్ణాహుతికి సీఎం హాజరయ్యారు. అలాగే పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వ్యాఖ్యానంలో ముద్రించిన తత్త్వమసి గ్రంథాన్ని సీఎం స్వీకరించారు. శ్రౌత మహాసభలో ఉత్తమ పండితునికి సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా స్వర్ణకంకణధారణ చేశారు. సీఎం వైఎస్ జగన్ వెంట వైఎస్సార్‌సీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రులు అవంతి శ్రీనివాస్, కురసాల కన్నబాబు, వెల్లంపల్లి శ్రీనివాస్, విప్ బూడి ముత్యాలనాయుడు, యంపీలు ఎంవివి సత్యనారాయణ, సత్యవతి, మాధవి, ఎమ్మెల్యేలు అదీప్‌రాజు, గుడివాడ అమర్‌నాథ్, తిప్పల నాగిరెడ్డి, ధర్మశ్రీ, గొల్లబాబూ రావు, విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఏయూ వీసీ ప్రసాదరెడ్డి, సమన్వయకర్తలు కేకే రాజు, విజయనిర్మల, టీటీడీ పాలక మండలి సభ్యులు ప్రశాంతిరెడ్డి, నాదెళ్ల సుబ్బారావు, శేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు చొక్కాకుల వెంకట రావు, రొంగలి జగన్నాథం, రూరల్ జిల్లా అధ్యక్షుడు శరగడం చినఅప్పలనాయుడు, వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, మరియు అధికారులు, అనధికారులు, స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


శ్రీనివాస చతుర్వేద హవనం పూర్ణాహుతిలో పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి


తత్వమసి గ్రంధావిష్కరణలో శ్రీచరణులు, స్వాత్మానందేంద్ర, వైఎస్ జగన్


శ్రీచరణుల ఆశీస్సులు అందుకున్న అనంతరం తెలంగాణ గవర్నర్ తమిళసై కు జ్ఞాపికను అందజేస్తున్న మహాస్వామి వారు.


ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు


తెలంగాణ గవర్నర్ తమిళసై ను పీఠప్రాంగణానికి తోడ్కొని వస్తున్న ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి


శ్రీచరణులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వార్ల ఆశీస్సుల అనంతరం బిజెపి జాతీయ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సుబ్రహ్మణ్య స్వామికి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం. చిత్రంలో టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తదితరులు


శ్రీచరణుల సన్నిధిలో స్వామి వారి ఆశీస్సులు పొందుతున్న సీఎం వైఎస్ జగన్, యంపీ విజయసాయి రెడ్డి, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు


స్వయం జ్యోతి మండపం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మహాస్వామి వారు, స్వాత్మానందేంద్ర స్వామి వారు తదితరులు


పీఠప్రాంగణంలో ఉన్న జమ్మి చెట్టును పూజిస్తున్న ఏపీ సీఎం వైఎస్ జగన్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు


శ్రీచరణులకు చిత్రపటాన్ని సమర్పించుకుంటున్న తెలంగాణ మంత్రి చలసాని శ్రీనివాస యాదవ్


శ్రీచరణులు మహాస్వామి వారి ఆశీస్సులను గైకొనుటకు విచ్చేసిన ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం


శారదాపీఠానికి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌ను శాలువతో సత్కరించి స్వాగతం పలుకుతున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట రావు


పూర్ణాహుతిలో పాల్గొన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి


జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్‌కు జ్ఞాపికను అందజేస్తున్న శ్రీచరణులు


మంత్రి ధర్మాన కృష్ణదాస్‌కు జ్ఞాపికను అందజేస్తున్న శ్రీచరణులు

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com